

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 188 | పేజీలు 14 | వేల 4/- | మంగళవారం 8 జూలై 2025




# సాంకేతికతే ఆయుధం

*- నేరాలపై సీఎం చంద్రబాబు పోరాటం*

- క్రైమ్ నియంత్రణకు సీసీ నిఘా
- పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద డేటా చట్టం
- పిడుగుల హెచ్చరికకు సైరన్ అలర్ట్
- డ్రోన్లతో సమగ్ర పర్యవేక్షణ
- బ్లాక్‌చైన్‌తో రికార్డు భద్రత
- వాట్సాప్ గవర్నెన్స్‌లో 517 సేవలు
- డేటా ఆధారంగా పథకాల రూపకల్పన
- పేదరిక నిర్మూలనకు మార్గదర్శి
- రియల్ టైమ్‌లో వరద డేటా ట్రాకింగ్
- చేపల వేటకు సముద్ర సూచనల అందుబాటులోకి
- రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో సీఎం చంద్రబాబు



*ఆంధ్రప్రదేశ్‌ను జీరో క్రైమ్ స్టేట్‌గా తీర్చిదిద్దేందుకు సాంకేతికతే ఆయుధంగా మారుతోంది. నేరాల నియంత్రణ నుంచి ప్రజల భద్రత, ప్రభుత్వ డేటా రక్షణ నుంచి పర్యావరణ హెచ్చరికల వరకూ - ప్రతి అంశానికీ టెక్నాలజీని సమర్థంగా వినియోగించే దిశగా సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. అమరావతిలో జరిగిన రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో క్రైమ్ హాట్‌స్పాట్లపై సీసీ కెమెరాల నిఘా, బ్లాక్‌చైన్‌తో ప్రభుత్వ రికార్డుల భద్రత, డ్రోన్ల వినియోగం, పిడుగుల హెచ్చరికల కోసం సైరన్ వ్యవస్థ వంటి అనేక కీలక మార్గదర్శకాలను సీఎం వెల్లడించారు.*

>>>2లో..



## న్యాయం చేసే నాయకత్వం

*యువనేత లోకేష్ స్పష్టమైన ప్రకటన*

- పదవుల విషయంలో రాజీ లేదు: లోకేష్
- కార్యకర్తల త్యాగమే ఈ రోజు అధికారానికీ కారణం
- తప్పులు చేస్తే సరిదిద్దుకుంటాం.. వినడానికి సిద్ధం
- చంద్రబాబు నాలుగోసారి సీఎం అయినా వినే స్వభావమే
- కేడర్‌కు పెద్దపీట.. యథార్థ నాయకత్వానికి లోకేష్ నిదర్శనం
- కష్టపడ్డవారికే గుర్తింపు.. సభ్యత్వం నుంచి సుపరిపాలన దాకా
- ఇంటింటికీ విజయాలు.. ప్రతీ కార్యకర్త ప్రజలతో మమేకం కావాలి
- విభజన హామీలపై పోరాటం కంటే పార్టీలో స్వచ్ఛతే ముందుగా
- ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి.. హామీలను నిలబెడుతున్నాం
- పార్టీలో సంస్కరణలు.. నాలుగు గోడల మధ్య సమస్యల పరిష్కారం
- సుపరిపాలన - తొలి అడుగు విజయవంతం చేయండి
- నెల్లూరు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్

4

## చంద్రబాబుకు ఆయురారోగ్యమే రాష్ట్ర అభివృద్ధికి మూలధనం

*- అందుకే ఆరోగ్యం రొట్టెను తీసుకున్నాను: మంత్రి లోకేష్*

- మతసామరస్యానికి నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఘన రొట్టెల పండుగ
- కూటమి ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా రూ.10 కోట్లు ఖర్చుపెట్టింది
- తెలుగువారి ఆనందమే మా విజయ లక్ష్యం
- మతాల మధ్య ఐక్యతకు సంకేతం రొట్టెల పండుగ
- నెల్లూరు రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి

6



## ప్రపంచ స్థాయిలో అక్షరాంధ్ర ప్రస్థానం

### - లోకేష్ నూతన విద్యావిజన్

- ఏపీ విద్యలో నూతన శకం ఆరంభం
- హైస్కూల్ మాదిరిగానే 175 మోడల్ స్కూళ్లు
- ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఏపీ విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం
- విద్యను రాజకీయాల నుంచి విముక్తం చేస్తాం
- విజన్‌తో కూడిన విద్యా విప్లవం
- ప్రభుత్వ స్కూళ్లను ప్రైవేటులకు దీటుగా మారుస్తాం
- అందరికీ సమానమైన, విలువలతో కూడిన విద్యే మా లక్ష్యం
- విద్యలో విజ్ఞానం.. సంక్షేమంలో గమ్యం.. కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి నారాయణ కృషితో దేశంలోనే ఉత్తమంగా నెల్లూరు వీఆర్ హైస్కూల్
- రాజకీయ జోక్యంతో విద్యను భ్రష్టుపట్టించిన గతపాలకులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యారంగంలో సమూల మార్పులు
- నెల్లూరు వీఆర్ హైస్కూలు ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేష్

5

నెల్లూరులో వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను ప్రారంభం

## నూతనోత్సాహానికి నాంది

- ఐటీ, విద్య మంత్రుల కలయికలో విద్యారంగ ప్రగతికి తొలి అడుగు
- ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది సంతోషం వెల్లివిరియింది
- విద్యకు చొరవగా అడుగులు
- భిక్షాటన చేసే చిన్నారులకు అడ్మిషన్ ఇచ్చిన మంత్రి
- అత్యాధునిక వసతులతో స్కూల్ సందర్శన
- విద్యార్థులకు లోకేష్ ఉత్సాహం కలిగించిన తీరు ప్రశంసనీయం
- విద్యే పేదరికం నుంచి బయటపడేందుకు సాధనం
- విద్యార్థి ప్రశ్నకు లోకేష్ హృద్యమైన సమాధానం
- వాల్ ఆఫ్ గ్రాటిట్యూడ్ వద్ద మంత్రి భావోద్వేగం
- తల్లి గురించి మాట్లాడుతూనే కళ్లల్లో కదిలిన కన్నీళ్లు
- హైడ్రోపోనిక్స్ ల్యాబ్ సందర్శన
- విద్యార్థుల తక్కువ వయసులో విశేష అవగాహనపై మంత్రి ఆశ్చర్యం
- మంత్రి నారాయణతో కలిసి ప్రారంభించిన విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్

3

# సాంకేతికతే ఆయుధం

## - నేరాలపై సీఎం చంద్రబాబు పోరాటం

- క్రైమ్ నియంత్రణకు సీసీ నిఘా
- పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద డేటా చట్టం
- పిడుగుల హెచ్చరికకు సైరన్ అలర్ట్
- డ్రోన్లతో సమగ్ర పర్యవేక్షణ
- బ్లాక్‌చైన్‌తో రికార్డు భద్రత
- వాట్సాప్ గవర్నెన్స్‌లో 517 సేవలు
- డేటా ఆధారంగా పథకాల రూపకల్పన
- పేదరిక నిర్మూలనకు మార్గదర్శి
- రియల్ టైమ్‌లో వరద డేటా ట్రాకింగ్
- చేపల వేటకు సముద్ర సూచనల అందుబాటులోకి
- రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, జూలై 7(ఎల్లో సింగం):

టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ

వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్ధంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కోన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్ధ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

### ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన

ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం- మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com


## 14న ఢిల్లీ పర్యటనకు సీఎం చంద్రబాబు

### - కీలక మంత్రులతో భేటీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు సన్నాహాలు పూర్తి చేశారు. జూలై 14న సాయంత్రం ఆయన ఢిల్లీకి బయలుదేరనున్నారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్,జలశక్తి శాఖ మంత్రి సీ.హెచ్.కృష్ణరెడ్డిలతో ప్రత్యేకంగా సమావేశమవనున్నారు. రాష్ట్రానికి అవసరమైన నిధుల విడుదల, పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం, పోలవరం, అమెనెస్టీ నిధులు, విభజన హామీలపై చర్చించనున్నట్లు సమాచారం. ప్రత్యేకంగా కేంద్ర సహకారం అవసరమైన అంశాలపై కూడా మంత్రి స్థాయిలో చర్చలు జరపనున్నారు.

ఇంకా ఇతర కేంద్ర మంత్రులతో కూడా చంద్రబాబు సమావేశం కావచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. విభజన అనంతరంగా రాష్ట్రానికి వచ్చిన నష్టాలను వివరించే ప్రణాళిక సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుండి సహాయంగా రావాల్సిన వివిధ అంశాలను స్పష్టంగా ప్రతిపాదించేందుకు వివరాలతో కూడిన నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## సేవా భావానికి నిదర్శనం..

### - వేగేశ్న ఆనందరాజు కన్నుమూతపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

రాజు వేగేశ్న ఫౌండేషన్ సంచాలకుడు వేగేశ్న ఆనందరాజు (67) మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఫౌండేషన్ ద్వారా ఆయన అందించిన సేవలు మరవలేనివన్నారు. దేవాలయాల్లో మౌలికవసతుల కల్పనకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. దేవాలయాల్లో అన్న ప్రసాద సత్రాలు, తాగునీటి ప్లాంట్లు ఏర్పాటు చేశారని, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో మంచిపేరు తెచ్చుకున్నారన్నారు. ఆనందరాజు మృతి తీరని లోటని చెబుతూ.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అయన విశాఖపట్నంలోని పెదవాల్తేర్ డాక్టర్స్ కాలనీలో ఆదివారం తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ఫౌండేషన్ నిర్వహణలో అనందరాజు కీలకంగా వ్యవహరిస్తూ.. దాని ద్వారా దేశంలోని వివిధ ఆలయాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు రూ.కోట్లు వెచ్చించారు. రూ.77 కోట్లతో తిరుమలలో అన్నదాన సత్రం, రూ.27 కోట్లతో నీటిశుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణకు ఏటా రూ.1.50 కోట్లు ఇస్తున్నారు. శిర్డీలోనూ నీటి ప్లాంట్ ఏర్పాటు చేశారు. తిరుపతి, ద్వారకా తిరుమలలో అసుపత్రులు నిర్మించారు. ఆయన స్వస్థలమైన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గణపవరంలో ఆరు ఎకరాల స్థలం కొనుగోలు చేసి.. పేదలకు ఇళ్ల స్థలాలు అందించారు.

## నెల్లూరులో వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను ప్రారంభం

# నూతనోత్సాహానికి నాంది

- ఐటీ, విద్య మంత్రుల కలయికలో విద్యారంగ ప్రగతికి తొలి అడుగు
- ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది సంతోషం వెల్లివిరియింది
- విద్యకు చొరవగా అడుగులు
- భిక్షాటన చేసే చిన్నారులకు అడ్మిషన్ ఇచ్చిన మంత్రి
- అత్యాధునిక వసతులతో స్కూల్ సందర్శన
- విద్యార్థులకు లోకేష్ ఉత్సాహం కలిగించిన తీరు ప్రశంసనీయం
- విద్యే పేదరికం నుంచి బయటపడేందుకు సాధనం
- విద్యార్థి ప్రశ్నకు లోకేష్ హృద్యమైన సమాధానం
- వాల్ ఆఫ్ గ్రాటిట్యూడ్ వద్ద మంత్రి భావోద్వేగం
- తల్లి గురించి మాట్లాడుతూనే కళ్లల్లో కదిలిన కన్నీళ్లు
- హైడ్రోపోనిక్స్ ల్యాబ్ సందర్శన
- విద్యార్థుల తక్కువ వయసులో విశేష అవగాహనపై మంత్రి ఆశ్చర్యం
- మంత్రి నారాయణతో కలిసి ప్రారంభించిన విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్





**నెల్లూరు, జూలై 7(ఎల్లో సింగం):** నెల్లూరు నగరంలో వీఆర్(వెంకటగిరి రాజా వారి) మున్సిపల్ కార్పొరేష్ హైస్కూల్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఎంతోమంది ప్రముఖులు చదువుకున్న వీఆర్ హైస్కూల్ గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురై మూతపడింది. 1875లో నగరం నడిబొడ్డున 12 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన పాఠశాలలో స్థానికులతో పాటు పొరుగు జిల్లాల నుంచి వచ్చి ఎంతోమంది విద్యార్థులు చదువుకున్నారు. ఈ పాఠశాలలోనే చదువుకున్న పురపాలక శాఖ మంత్రి నారాయణ చొరవ తీసుకుని రూ.15 కోట్ల వ్యయంతో పాఠశాలను ఆధునీకరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దిన వీఆర్ మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ ను పురపాలక శాఖ మంత్రి నారాయణతో కలిసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.షరణితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పీ-4 స్ఫూర్తితో డీఎస్ ఆర్ గ్రూప్స్ నిధులతో మూలాపేటలో బాలికల ఉన్నత పాఠశాల, వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో ఆర్ ఎస్ ఆర్ మున్సిపల్ హైస్కూల్ లో మౌలిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన చేశారు. ముందుగా కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పాఠశాల సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

### భిక్షాటన చేసే ఇద్దరు చిన్నారులకు అడ్మిషన్ కల్పించిన మంత్రి నారా లోకేష్

వీఆర్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి నారా లోకేష్ ముందుగా.. పాఠశాలలో తమకు చదువు చెప్పించాలని గత శనివారం కమిషనర్ ను అభ్యర్థించిన ఇద్దరు చిన్నారులు సీహెచ్ పెంచలయ్య, వి.వెంకటేశ్వర్లకు తన చేతుల మీదుగా అడ్మిషన్ ఫాంలు ఏవో వెంకటరమణకు అందజేశారు. చిన్నారుల విద్యాభ్యాసానికి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. చిన్నారులు కష్టపడి బాగా చదువుకోవాలని, భవిష్యత్ లో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

పాఠశాల మొత్తం కలియతిరిగి విద్యార్థులను ఉత్సాహపరిచిన మంత్రి లోకేష్

అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన వీఆర్ మున్సిపల్ హైస్కూల్ తరగతి గదులను మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. పాఠశాల మొత్తం కలియతిరిగి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉత్సాహపరిచారు. యాక్టివిటీ రూమ్, కెమిస్ట్రీ ల్యాబ్, బయాలజీ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, హైడ్రోపోనిక్స్ ల్యాబ్, రోబోటిక్ లాబ్, లైబ్రరీ, డాన్స్, మ్యూజిక్, డ్రాయింగ్ రూమ్ లు పరిశీలించారు. ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరితో ఫోటోలు దిగారు. అనంతరం ఆధునిక సదుపాయాలతో ఏర్పాటుచేసిన పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. క్రికెట్, వాలీ బాల్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

### పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ఒక్కటే ఏకైక సాధనం

పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ఒక్కటే ఏకైక సాధనం అని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రపంచాన్ని విద్య ఏ రకంగా మారుస్తుందని ఏడో తరగితి చదివే పర్ణిక్ సాయి ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ను ప్రశ్నించారు. ఇందుకు మంత్రి సమాధానం ఇస్తూ.. మంచి ప్రశ్న అడిగావు. పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ద్వారానే సాధ్యం. చదువు ద్వారానే ఉన్నతస్థానానికి వెళ్లగలం. ఎడ్యుకేషన్, ఇమ్మిగ్రేషన్ బలమైన సాధనాలు. నువ్వు కంపెనీ ప్రారంభించి పది మందికి ఉద్యోగాలు కల్పించాలని పర్ణిక్ సాయిని ఉత్సాహపరిచారు.

### వాల్ ఆఫ్ గ్రాటిట్యూడ్ అంటే ఏమిటి?

తరగతి గదులు పరిశీలన సందర్భంగా 'వాల్ ఆఫ్ గ్రాటిట్యూడ్' అంటే ఏమిటని ఐదో తరగితి విద్యార్థినిని మంత్రి లోకేష్ ప్రశ్నించారు. మనం ఈ స్థాయికి రావడానికి కారణమైన వారికి కృతజ్ఞతలు తెలపడం అని వివరించారు. తాను ఈ స్థాయికి రావడానికి తన తల్లి గారు కారణమని ఈ సందర్భంగా చెప్పారు. తానే క్రమశిక్షణ నేర్పించారని, ఆమె వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని మంత్రి భావోద్వేగానికి గురయ్యారు.

విద్యార్థులు తన చిత్రంతో రూపొందించిన ఆటన్ క్రాఫ్ట్ పై మంత్రి నారా లోకేష్ సంతకం చేశారు. కోయంబత్తూర్ తర్వాత వీఆర్ స్కూల్ లో ఏర్పాటుచేసిన రెండో హైడ్రోపోనిక్స్ ల్యాబ్ ను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు హైడ్రోపోనిక్స్ విధానంపై ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. మట్టి లేకుండా నీరు, కొబ్బరి పీచుతో మొక్కలను పెంచడమే హైడ్రోపోనిక్స్ విధానం అంటూ విద్యార్థులు మంత్రి లోకేష్ కు వివరించారు.





ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.షరణి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ ఓ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.








# న్యాయం చేసే నాయకత్వం

## - యువనేత లోకేష్ స్పష్టమైన ప్రకటన

- పదవుల విషయంలో రాజీ లేదు: లోకేష్
- కార్యకర్తల త్యాగమే ఈ రోజు అధికారానికి కారణం
- తప్పులు చేస్తే సరిదిద్దుకుంటాం.. వినడానికి సిద్ధం
- చంద్రబాబు నాలుగోసారి సిఎం అయినా వినే స్వభావమే
- కేడర్‌కు పెద్దపీట.. యథార్థ నాయకత్వానికి లోకేష్ నిదర్శనం
- కష్టపడ్డవారికే గుర్తింపు.. సభ్యత్వం నుంచి సుపరిపాలన దాకా
- ఇంటింటికీ విజయాలు.. ప్రతీ కార్యకర్త ప్రజలతో మమేకం కావాలి
- విభజన హామీలపై పోరాటం కంటే పార్టీలో స్వచ్ఛతే ముందుగా
- ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి.. హామీలను నిలబెడుతున్నాం
- పార్టీలో సంస్కరణలు.. నాలుగు గోడల మధ్య సమస్యల పరిష్కారం
- సుపరిపాలన - తొలి అడుగు విజయవంతం చేయండి
- నెల్లూరు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్




**నెల్లూరు, జూలై 7(ఎల్లో సింగం):** తెలుగుదేశం పార్టీలో పనిచేసే వారికి, కష్టపడేవారికే పదవులు ఇస్తాం, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తిలేదు, కేడర్ ను బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నాం. గతంలో మాదిరి మరోసారి నష్టపోవడానికి సిద్ధంగా లేం, 4నెలలకోసారి యావత్ కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గతంలో జరిగిన పొరపాటు మళ్లీ జరగనీయద్దు, తప్పులు జరిగితే సరిదిద్దుకుంటాం. చంద్రబాబు కూడా చెబితే వింటారు, నాలుగోసారి సిఎం అయినా వినడానికి సిద్ధంగా ఉన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నెలాఖరులోగా ఎఎంసిలు, దేవాలయ కమి టీలు పూర్తిచేస్తాం. కోటిమంది సభ్యులుగల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం పార్టీ. సొంత కార్యకర్తలను కారుకింద తొక్కేసిన నేత రాష్ట్రంలో ఉన్నారు. కనీసం ఇంటికి వెళ్ళి పరామర్శించడానికి కూడా జగన్‌కి మనస్సు రాలేదు.

అదే మన అధినేత చంద్రబాబు కందుకూరు వెళ్లినపుడు తొక్కిసలాట జరిగితే ఇంటింటికీ వెళ్లి క్షమాపణ చెప్పారు. మనకి వాళ్లకు వ్యత్యాసం అదే. ఈరోజు మన అధికారం వెనుక ఎంతోమంది త్యాగాలు దాగి ఉన్నాయి. చంద్రబాబుని 53రోజులు జైలుకు పంపి వేధించారు, పోలీసులు నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే ఆలోచించి ముందుకు సాగాలి.

### ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

యువగళం పాదయాత్రలో చాలామంది నాతో నడిచారు, మార్పు నెల్లూరు నుంచే మొదలైంది, పాదయాత్రలో ప్రధానంగా నన్ను పనిచేసిన వారిని గుర్తించాలని కోరారు, సభ్యత్వం, మన టిడిపి వంటి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించిన ఉత్తమ కార్యకర్తలతో గత ఏడాదికాలంగా సమావేశమవుతున్నా. నాయకులు కార్యకర్తల స్వరం వినాలి, కార్యకర్తే అధినేత అని నమ్మి వారికి పెద్దపీట వేస్తున్నాం. 2013నుంచి పార్టీలో నేను క్రియాశీలకంగా ఉన్నా, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు పార్టీ కార్యక్రమాలన్నీ ప్రతి కార్యకర్త డోర్ టు డోర్ వెళ్లాలి. ప్రతిపక్షంలో ఉండగా టెక్నాలజీతో జోడించి కార్యక్రమాలు నిర్వహిస్తే ఫలితాలు వచ్చాయి. అధికారంలోకి వచ్చాక కూడా అదే ఒరవడి కొనసాగిస్తున్నాం. గత ఏడాది కాలంలో సభ్యత్వం తర్వాత సుపరిపాలన – తొలి అడుగు కార్యక్రమం మాత్రమే ఇచ్చాం. కార్యకర్తలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములై కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

### ఇబ్బందులున్నా హామీలు అమలుచేస్తున్నాం

ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాం. ఒకే ఒక్క జిఓతో 10వేలకోట్లు తల్లుల ఎకౌంట్లో వేశాం. కార్యకర్తలంతా ప్రజలతో మమేకం కావాలి. డబ్బులివ్వడమే కాదు, తల్లులను గౌరవించాలి. క్రమశిక్షణ, పట్టుదలతో పార్టీ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి. కుటుంబం అన్నాక సమస్యలుంటాయి, కలసి కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుందాం. పార్టీలో సంస్కరణల కోసం జగన్‌పై కంటే 5రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడతా. నాలుగుగోడల మధ్య సమస్యలు చర్చిద్దాం, నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడదాం. చంద్రబాబు నియోజకవర్గాలకు వెళ్లినపుడు కూడా కార్యకర్తలను కలుస్తున్నారు, పార్టీ వ్యవస్థలో మార్పులు తెచ్చాం. నిరంతరం పార్టీ కేడర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. క్షేత్రస్థాయిలోకి వెళ్లందే సమస్యలు తెలియవు.

### సుపరిపాలనలో - తొలి అడుగు విజయవంతం చేయండి

సుపరిపాలనలో–తొలి అడుగు విజయవంతం చేయాల్సిన బాధ్యత మీపై ఉంది. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం, ఈ ఏడాదిలోనే నిరుద్యోగ భృతి కూడా ఇస్తాం. మెగా డిఎస్సీలో 16,347 పోస్టులు భర్తీచేస్తున్నాం, మిగిలిన ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పద్ధతి ప్రకారం భర్తీచేస్తాం. గత 12నెలల్లో అయిదేళ్లలో రాని కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. ఎప్పుడు లేనివిధంగా సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం. మంత్రివర్గంలో 17మంది కొత్తవాళ్లు ఉన్నారు, అయినా మంత్రులందరరం తరచూ కూర్చొని క్షేత్రస్థాయి సమస్యలు తెలుసుకుంటున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగూరు నారాయణ, ఎన్ఎండి ఫరూక్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.














# ప్రపంచ స్థాయిలో అక్షరాంధ్ర ప్రస్థానం

## - మంత్రి లోకేష్ నూతన విద్యావిజన్

- ఏపీ విద్యలో నూతన శకం ఆరంభం
- హైస్కూల్ మాదిరిగానే 175 మోడల్ స్కూళ్లు
- ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఏపీ విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం
- విద్యను రాజకీయాల నుంచి విముక్తం చేస్తాం
- విజన్‌తో కూడిన విద్యా విప్లవం
- ప్రభుత్వ స్కూళ్లను ప్రైవేటులకు దీటుగా మారుస్తాం
- అందరికీ సమానమైన, విలువలతో కూడిన విద్యే మా లక్ష్యం
- విద్యలో విజ్ఞానం.. సంక్షేమంలో గమ్యం.. కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి నారాయణ కృషితో దేశంలోనే ఉత్తమంగా నెల్లూరు వీఆర్ హైస్కూలు
- రాజకీయ జోక్యంతో విద్యను భ్రష్టుపట్టించిన గతపాలకులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యారంగంలో సమూల మార్పులు
- నెల్లూరు వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేష్



**నెల్లూరు, జూలై 7(ఎల్లో సింగం):** రాబోయే రోజుల్లో ఏపీ విద్యావ్యవస్థను దేశంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. నెల్లూరులో సుమారు 15కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన వీఆర్ స్కూలును మంత్రి లోకేష్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... నెల్లూరు వీఆర్ హైస్కూల్ దేశంలోనే నంబర్ వన్ మోడల్ స్కూల్‌గా అవతరిస్తుందన్నారు. ఈ పాఠశాలను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి మంత్రి నారాయణ రూపకల్పన చేశారు. నెల్లూరు నగరంలోని వీఆర్ (వెంకటగిరి రాజా) ఉన్నత పాఠశాల 150 సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. 1875లో స్థాపించబడిన ఈ పాఠశాల నెల్లూరుకు గర్వకారణం. మంత్రి నారాయణ నాయకత్వంలో వీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల తిరిగి ప్రారంభించడం సంతోషకరమైన విషయం. ఇక్కడ చదువుకున్న చాలా మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారు. స్వర్గీయ బెజవాడ గోపాల్ రెడ్డి, ఎన్ జనార్ధన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వంటి వారు ఈ పాఠశాల పూర్వవిద్యార్థులే. వీఆర్ స్కూలులోని సౌకర్యాలు చూసి నాకు ఆనందం కలుగుతోంది. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రులో కూడా ఇదేవిధంగా స్కూలును అభివృద్ధి చేస్తున్నాం. రాబోయే అయిదేళ్లలో వీఆర్ హైస్కూలు తరహాలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 నియోజకవర్గాల్లో లీప్ మోడల్ స్కూళ్లను అభివృద్ధిచేస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

### నారాయణ చొరవతో ప్రపంచస్థాయి సౌకర్యాలు

మంత్రి నారాయణ వీఆర్ పాఠశాలలో 5 నుండి 10వ తరగతి వరకు చదివారు. చదువు పూర్తయ్యాక అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో ఆధునీకరించిన వీఆర్ పాఠశాలలో ఈ ఏడాది 1,050 మంది నిరుపేద విద్యార్థులు డిజిటల్ విద్యను పొందుతారు. మాట నేర్పేది అమ్మ, నడక నేర్పేది అమ్మ, బాధ్యత నేర్పేది అమ్మ. మనకోసం జీవితాన్ని త్యాగం చేసేది అమ్మ. భూమి కంటే ఎక్కువ భారం మోసేది అమ్మ. అటువంటి తల్లుల రుణం తీర్చుకునేందుకే తల్లికి వందనం పథకాన్ని ప్రవేశపెట్టాం. అ, ఆలు నేర్పేది ఉపాధ్యాయులు. పిల్లల జీవితాల్లో సూపర్ హీరో టీచర్. పిల్లల భవిష్యత్తుకి పునాది వేసేది ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులకు ఒక స్వార్థం ఉంటుంది, ఆయన పాఠాలు చెప్పిన అందరికీ ఫస్ట్ ర్యాంకు రావాలని, వారు ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటాడు. అందుకే మనకి ప్రతిరోజు కనిపించే దేవుడు ఉపాధ్యాయుడని మంత్రి లోకేష్ అన్నారు.

### పీ4 ద్వారా పేద కుటుంబాల దత్తత!

సంక్షేమంతో పాటు సమాజంలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ 4 విధానాన్ని తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా వీఆర్ స్కూల్‌లోని అనేకమంది పేద విద్యార్థుల కుటుంబాలను దాతలు దత్తత తీసుకున్నారు. నారాయణ కుమార్తె శరణి స్వయంగా 20 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఇక్కడి విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల ద్వారా 4 సెట్ల యూనిఫాంలు, సైకిళ్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. అడ్మిషన్లు ప్రారంభించిన మొదటి రోజే వెయ్యికి పైగా దరఖాస్తులు వచ్చాయి. అధిక డిమాండ్ కారణంగా పాఠశాల అడ్మిషన్లు లేవనే బోర్డును ఏర్పాటు చేసింది. ఇది సానుకూల మార్పుకు స్పష్టమైన సంకేతం. వచ్చే ఏడాది మరో వెయ్యిమంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తారు, భవిష్యత్తులో ఇంటర్మీడియట్ స్థాయి వరకు ఉచిత విద్యను విస్తరిస్తారు. మంత్రి నారాయణ విద్యార్థులకు ఉచిత రవాణా, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించడానికి కూడా ప్రణాళిక సిద్ధం చేశారు. పేద చిన్నారులు పెంచలయ్య, వెంకటేశ్వర్లు ఇక్కడ అడ్మిషన్ పొందినందుకు నేను వ్యక్తిగతంగా చాలా సంతోషిస్తున్నాను. వారి ఉన్నత విద్యకు నేను పూర్తి బాధ్యత వహించి, అన్నివిధాలా అండగా నిలుస్తానని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

### అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి

ఎన్నికల సమయంలో వీఆర్ హైస్కూల్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరిస్తానని, స్థానిక విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ప్రజల ఆశీస్సులతో ఆయన ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక పాఠశాలను తిరిగి తెరిపించి, ఆధునీకరించడం ద్వారా తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. రాత్రి 10గంటల సమయంలో కూడా నాకు ఫోన్ చేసి వెంటపడి ఈ స్కూలు అనుమతులు సాధించుకున్నారు. నెల్లూరు వీఆర్ స్కూలులో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో రూ.15 కోట్ల విలువైన పనులను చేపట్టడానికి ముందుకు వచ్చింది. ఈ పనులను మంత్రి నారాయణ వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ... వేగంగా పూర్తయ్యేలా చూసుకున్నారు. నారాయణ రెండవ కుమార్తె, నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ శరణి ఆరునెలలపాటు అహర్నిశలు కష్టపడి అభివృద్ధి చేశారు. పిల్లల్లో విద్యపట్ల ఆసక్తిని రేకెత్తించేలా ఒక శక్తివంతమైన అభ్యాస వాతావరణాన్ని వీఆర్ స్కూలులో సృష్టించారు. డిజిటల్ తరగతి గదులను ఏర్పాటుచేశారు. దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా పర్యావరణ పరిరక్షణకు హైడ్రోపోనిక్ వ్యవస్థల వంటి సాంకేతికతలను ప్రవేశపెట్టారు. నృత్యం, సంగీతం, డ్రాయింగ్ రూములు, ఆట స్థలం, రోబోటిక్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశారని మంత్రి లోకేష్ వివరించారు.

### ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు

దురదృష్టవశాత్తు చారిత్రాత్మక వీఆర్ పాఠశాలను గత ప్రభుత్వ హయాంలో మూసివేశారు. మంత్రి నారాయణ తాను చదివిన పాఠశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తిరిగి ప్రారంభించారు. నిరుపేద పిల్లలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు వీలుగా పాఠశాలలో మౌలిక సదుపాయాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అప్‌గ్రేడ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం ఒక సంవత్సరంలోనే విద్యారంగంలో గణనీయమైన మార్పులు తెచ్చాం. ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలతో పోటీ పడుతున్నాయి. వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో ఆధునిక తరగతి గదులు, రక్షిత తాగునీటి సౌకర్యం, స్మార్ట్ బోర్డులు, తదితర సౌకర్యాలన్నీ అందుబాటులోకి వచ్చాయి. ఉపాధ్యాయ కొరత లేకుండా తగిన సంఖ్యలో టీచర్లను నియమించారు. 2014-19 నడుమ మంత్రి నారాయణ నెల్లూరులో రూ.5,250 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేశారు. 2024 ఎన్నికల సమయంలో ఆయన 84,000 ఇళ్లను స్వయంగా సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### విద్యాశాఖను సవాలుగా స్వీకరించా

నాకు సవాళ్లు అంటే ఇష్టం. ఎవరూ కోరుకోని విద్యాశాఖను సవాలుగానే స్వీకరించా. గత 37 సంవత్సరాలుగా గెలవని మంగళగిరిని ఎంచుకుని మొదటి ప్రయత్నంలో ఓడిపోయా, ఆ తర్వాత పట్టుదలతో పనిచేసి గత ఏడాది ఎన్నికల్లో రాష్ట్రంలోనే 3వ అతిపెద్ద మెజారిటీతో గెలుపొందాను. విద్యాశాఖను ప్రక్షాళన చేయడమే నా తదుపరి లక్ష్యం. నేను బాధ్యతలు స్వీకరించినప్పుడు ఈ శాఖలో విద్యార్థులకు సంబంధించిన సరైన డేటా కూడా లేదు. గుడ్లు, చిక్కీలు, యూనిఫాంలు... ఇలా ప్రతి అంశంలో రాజకీయ జోక్యంతో భ్రష్టు పట్టించారు. మేం అధికారంలోకి వచ్చాక విద్యారంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద విద్యా కిట్‌లు అందించాం, డొక్కా సీతమ్మ పేరు మీద సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా కేజీ టు పీజీ పాఠ్యాంశాల్లో మార్పులు తెచ్చాం. చిన్నారుల సమగ్ర విద్యాభ్యాసం కోసం లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ( నాజూరా) మోడల్ ను ప్రవేశపెట్టాం. వన్ క్లాస్ - వన్ టీచర్ విధానంతో 9,600 మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఏర్పాటుచేశాం. తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షలమంది విద్యార్థుల తల్లుల ఎకౌంట్లకు రూ.10 వేల కోట్లు జమచేశామని మంత్రి లోకేష్ తెలిపారు.

### విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యత

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించి, ఇటీవలే విజయవంతంగా అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించాం, త్వరలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టబోతున్నాం. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ ద్వారా అత్యంత పారదర్శకంగా 67,732 మంది ఉపాధ్యాయుల బదిలీలు, 4,477 మందికి పదోన్నతులు కల్పించాం. రాష్ట్రవ్యాప్తంగా మెగా పీటీఎం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తూ విద్యాప్రమాణాల మెరుగుదలకు తల్లిదండ్రుల సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నాం. ఈ నెల 10వ తేదీన మెగా పీటీఎం నిర్వహిస్తున్నాం. విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుచే నైతిక విద్యపై పుస్తకాలు, వీడియోలు తయారుచేసి విద్యార్థులకు అందిస్తున్నాం. తరగతి గది నుంచే మహిళలను గౌరవించే పాఠ్యాంశాల బోధనతోపాటు, వారికి పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణం కల్పిస్తున్నాం. పాఠ్యాంశాల్లో ఇంటిపనులు స్త్రీ, పురుషులకు సమానంగా ఉండేలా చర్యలు తీసుకున్నాం.

ప్రతి శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించి, ఆ రోజున యోగా, క్రీడలు వంటి విద్యేతర కార్యక్రమాలపై దృష్టిసారించేలా చర్యల చేపట్టాం. ఇంటర్మీడియట్ విద్యలో కీలక సంస్కరణలను అమలు చేస్తున్నాం. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. సుమారు లక్ష మంది విద్యార్థులకు నీట్/జెఇఇ పరీక్షలకు మెటీరియల్‌తో పాటు శిక్షణ అందిస్తున్నాం. రాష్ట్రంలో రాబోయే నాలుగేళ్లలో నూరుశాతం అక్షరాస్యతను సాధించడానికి ప్రాజెక్టు అక్షర ఆంధ్రను ప్రారంభించాం. కేజీ నుంచి పీజీ వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేపట్టాం. విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం ఉపాధ్యాయులు, అధికారుల సమష్టి కృషితో, పట్టుదలతో పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, ఎన్ఎండి ఫరూక్, పొంగూరు నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లాకు చెందిన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఆయురారోగ్యమే రాష్ట్ర అభివృద్ధికి మూలధనం

## - అందుకే ఆరోగ్యం రొట్టెను తీసుకున్నాను: మంత్రి లోకేష్

- మతసామరస్యానికి నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఘన రొట్టెల పండుగ
- కూటమి ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా రూ.10 కోట్లు ఖర్చుపెట్టింది
- తెలుగువారి ఆనందమే మా విజయ లక్ష్యం
- మతాల మధ్య ఐక్యతకు సంకేతం రొట్టెల పండుగ
- నెల్లూరులో బారా షహీద్ దర్గా రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి



**నెల్లూరు, జూలై 7(ఎల్లో సింగం):**

రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చుపెట్టిందని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మతసామరస్యానికి ప్రతీకైన నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా రొట్టెల పండుగలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా దర్గా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు కూటమి ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం బారా షహీద్ దర్గాను సందర్శించారు. ముస్లిం మత పెద్దలు నారా లోకేష్ కు గలఫ్ ను అలంకరించారు.దర్గాలో ఉన్న మహ్మద్ ప్రవక్త అనుచరులు 12 మంది అమరవీరుల చిహ్నాల పై చాదర్ లను కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం స్వర్ణాల చెరువులో ఆరోగ్యం రొట్టెను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులమతాలకు అతీతంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని చక్కటి పాలన అందిస్తున్నాం. 2014 తర్వాత రొట్టెల పండుగ అద్భుతంగా జరిగేది. ఆనాడు నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు నిధులు కేటాయించారు. అనేక పనులు చేపట్టారు. ఈ సారి కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. రూ.10 కోట్లు ఈ కార్యక్రమం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చుపెట్టడం జరిగింది.

**ఆరోగ్యం రొట్టెను స్వీకరించిన మంత్రి నారా లోకేష్**

టీడీపీ, కూటమి ప్రభుత్వం ఆలోచన ఒక్కటే.. తెలుగువారు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలి. దేవుడు ఆరోగ్యంగా చూసుకోవాలనే లక్ష్యంతో మేమంతా ప్రార్థిస్తూ ఉంటాం. ఈ రోజు రొట్టెల పండుగలో ఏ రొట్టె తీసుకోవాలనేది బాగా చర్చించాం.

నేను బలంగా నమ్మది చంద్రబాబు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. అందుకే ఆరోగ్యం రొట్టెను తీసుకోవడం జరిగింది. ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ కూటమి ప్రభుత్వానికి ఉండాలి. ఏ బాధ్యతతో అయితే ప్రజలు గెలిపించారో దానిని నెరవేరుస్తాం. అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తాం. ఎక్కువ మంది మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారు. మంత్రివర్గంలో 17 మంది కొత్తవారు ఉన్నారు. కసితో పనిచేయాలనే లక్ష్యంతో ఉన్నాం. సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. నాలుగేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, జిల్లా టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# ఒకటవ తేదిన ఇంటి తలుపుతట్టి పథకాలు ఇస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం

**- అందుకే ఏడాది పాలనపై ఎటు చూసినా హర్షం వ్యక్తమవుతోంది**

**- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-19వ డివిజన్ సాయినగర్ లో తొలి అడుగు-ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం**

**- జిల్లాను ఆటోమొబైల్, సోలార్ హబ్ గా మారుస్తున్నామన్న దగ్గుపాటి**





**అనంతపురం ఎల్లో సింగం న్యూస్**

అనంతపురం జిల్లాను ఆటోమొబైల్, సోలార్ హబ్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 19వ డివిజన్ సాయి నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చాలా చోట్ల ఒకటవ తేదీ పింఛన్ ఇంటికి వచ్చి అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తల్లికి వందనం ఇంట్లో ఉన్న అందరి పిల్లలకి వచ్చిందని కొందరు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. మరికొన్ని చోట్ల ఎమ్మెల్యే దగ్గుపాటికి కొన్ని విజ్ఞప్తులు కూడా చేశారు. సూర్య నగర్ కాలనీవాసులు మరువ వంక వలన ఇబ్బందులు పడుతున్నామని భారీ వర్షాలు వచ్చిన సమయంలో కాలనీలోకి నీరు వస్తోందని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ నడిమి వంక, మరువంక ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని త్వరలోనే పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. మరికొన్నిచోట్ల ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణాల గురించి విజ్ఞప్తులు చేయగా ఇవి కూడా ఈ ఏడాదిలోనే మొదలవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే కీలకమైన హామీలన్నీ నెరవేర్చి ప్రజల్లోకి వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోందన్నారు. మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాల మీద ప్రత్యేకించి హర్షం వ్యక్తమవుతోందన్నారు. తొలి ఏడాదిలోనే 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు, 8.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పించారన్నారు. గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తీసుకురావడం వలన 35వేల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. తాజాగా మరికొన్ని ఆటోమొబైల్ పరిశ్రమలు తీసుకొస్తున్నారని, సోలార్ ఇండస్ట్రీస్ కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలోనే అమరావతి, పోలవరం నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో కార్యక్రమాలు చేసినా చెప్పుకోలేకపోయామన్నారు. ఈసారి చేసిన వాటి గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. ఇంకా నాలుగు ఏళ్లలో చేయాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయని ప్రజల నుంచి పూర్తి సహకారం అవసరమని ఎమ్మెల్యే దగ్గుపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ కార్పొరేటర్ బాలాంజనేయులు, డివిజన్ నాయకులు లక్ష్మీదేవమ్మ , ఓబుల్ రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జె ఎల్ మురళీధర్, రాయల్ మురళి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగవరం రవి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దిన్, కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కొండన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి సీనియర్ నాయకుడు నాగన్న, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మున్వర్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు మనోహర్, మాజీ కార్పొరేటర్లు సరళ, మల్లెల దుర్గేష్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, డిష్ ప్రకాష్, దాడి మల్లికార్జున, సరిపోటి శ్రీకాంత్, రమాదేవి, వడ్డే భవాని, అయేషా, మణి రవి, గోళ్ళ సుధాకర్ నాయుడు, సుంకన్న, శ్రీనివాస్ గౌడ్, ఈడిగ నాగభూషణం, బెస్త పవన్ కుమార్, గంగవరం అంజి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల పట్టణంలోని 1 వ వార్డు రామనగర్ సుపరిపాలనలో తొలి అడుగు





**చీరాల ఎల్లో సింగం న్యూస్**

చీరాల పట్టణంలోని 1 వ వార్డు రామనగర్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు పాల్గోన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తేలుసుకొని సమస్యలను తక్షణమై పరిష్కారించాలని అధికారులకు అదేశాలు జారిచేశారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే కొండయ్య గారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో మాజీ సీఎం జగన్ రాష్ట్రాన్ని అర్ధికసంక్షోభంలోకి నెట్టివేశాడని కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక సియం చంద్రబాబు సంక్షోభంలో ఉన్న ఎపిని సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టి. బి. ముక్త్ భారత్ అభియాన్ విజయంతం చేద్దాం- డాక్టర్ జులేఖ బేగం

టి. బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమమును విజయవంతం చేద్దామని చింతపర్తి పి. హెచ్. సి.వైద్యులు డాక్టర్ జులేఖ బేగం అన్నారు. టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100రోజుల కార్యక్రమం లో భాగంగా కూరపర్తి గ్రామం లో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా డాక్టర్ జులేక బేగం ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ టి. బి. వ్యాధి పై ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.అన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగత్రాగు వారిని, మద్యం సేవించు వారిని, గతం లో టి. బి. జబ్బు వచ్చి భాగైన వారిని, హెచ్. ఐ. వి. పాజిటివ్ వారిని, బి. ఎమ్. ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని గుర్తించి వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి, వారికి పాజిటివ్ వచ్చిన యెడల ఆరు నెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. చికిత్స సమయం లో రోగి ఖాతా లో రు 1000/-జమ చేయడం జరుగుతుంది అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం కోసం ఈ పైకం వారికి ఇవ్వడం జరుగుతుంది




అన్నారు. అనంతరం నినాదాలు చేస్తూ, ప్లాకార్డ్స్ ప్రదర్శన చేస్తూ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఏ. ఎన్. ఎమ్.ధనలక్ష్మి, ఆశాకార్యకర్తలు 104 పైలెట్ కేశవ, ప్రజలు పాల్గొన్నారు.

## క్షమాపణతోనే శాంతి సాధ్యం

### కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

కోపం, ద్వేషం, ప్రతీకారం ప్రజ్వరిల్లేచోట వాటి మెడలు వంచి శాంతికి బాటలు వేసే ఒకే ఒక్క గొప్ప సుగుణం క్షమా గుణమేనని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. సోమవారం ప్రపంచ క్షమాపణ దినోత్సవం సందర్భంగా కారుణ్య కార్యాలయంలో క్షమా గుణాన్ని ప్రతివారు జీవన విధానంగా చేసుకోవాలని కోరుతూ గోడ పత్రికలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ ఎందరో ఆర్తనాదాలకు కారణం అవుతున్న కామ,క్రోధ, లోభ, మోహ,మద మాత్సర్యాలనే హీన గుణాలను జయించే ఏకైక గొప్ప గుణం క్షమా గుణం అని అన్నారు. క్షమాగుణం అంటే శాంతి, కరుణ,జాలి, దయ,సానుభూతి, త్యాగం ,సహనం లాంటి ఉన్నత గుణాలు కలిగి ఉండటమేనని అన్నారు. ప్రతి మతం మనుషులంతా క్షమాగుణాన్ని కలిగి ఉండటమేఉదాత్తమైన లక్షణమని చెప్తుందని అన్నారు.సామాజిక సామరస్యానికి క్షమాపణ అత్యవసరం అని అన్నారు. హృదయాల్లో,మనసుల్లో ప్రతికారెచ్చల తో రగిలి పోవటం కంటే క్షమాపణ కలిగి ఉండటం సర్వ శ్రేష్టమని అన్నారు.నేటి సమాజంలో పిల్లలకుఅన్నిటికంటే ముఖ్యంగా క్షమాగుణం గురించి భోదించాల్సిన అవసరం నేటి తరానికి ఉందన్నారు. తరం మారాలన్న, గాయం మానాలన్నా, హృదయాల్లో ఉన్న ద్వేషం పోవాలన్న క్షమాగుణం అనే బీజాన్ని పిల్లల్లో నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కారుణ్య సభ్యులు ప్రవీణ్ కుమార్, రామకృష్ణ, యుగంధర్, శివ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

**- సీయం సహాయ నిధి ద్వారా ఆప్తులకు ఆపన్న హస్తం**

**- 8 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**- చిత్తూరు పార్లమెంటు సభ్యునికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు**



చిత్తూరు జూలై 7/ఎల్లో సింగం

చిత్తూరు పార్లమెంటు పరిధిలోని పలు బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆపదలో ఉన్న ఆప్తులకు ఆపన్న హస్తాన్ని అందించారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎనిమిది మంది బాదితులకు సుమారు 13,27,560 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు చిత్తూరులోని ఎంపీ కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీజ్ ఫండ్ చెక్కులను అందజేసారు రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని పేద ప్రజల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న చిత్తశుద్ధిని వివరించారు

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పొందిన వారిలో పెనుమూరు మండలం పెలితళ్లు గ్రామానికి చెందిన యన్.నాధముని( 42,746) జీడీ నెల్లూరు మండలం వింజం గ్రామానికి చెందిన కె.మోహన్ రెడ్డి (44,195)ఐరాల మండలం, పొలకల గ్రామానికి చెందిన బేబీ ప్రత్యూష (35,917) పుంగనూరు,తేరువీధికి చెందిన బి.విజయకుమార్ (2,00,000), ఐరాల మండలం, ఐరాల గ్రామానికి చెందిన రాజారెడ్డి (1,15000)వెదురు కుప్పం మండలం పెరుమళ్ళపల్లి గ్రామానికి చెందిన రవిబాబు (2,09,945) చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 190 రామా పురానికి చెందిన దేవేంద్ర బాబు ( 51,385), తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట గ్రామానికి చెందిన జి. గిరిబాబు (6,28,372) ఉన్నారు. కష్టాలలో ఉన్న వారందరికీ అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఈ సందర్భంగా బాదిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ప్రజల కష్టాలు తెలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు లాంటి వారు చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు: అవనిగడ్డ డి.ఎస్.పి విద్యశ్రీ




అవనిగడ్డ. జులై 7::ఎల్లో సింగం న్యూస్

అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో ఇసుక, బుసక, మట్టి లాంటివి అక్రమ రవాణా చేస్తే వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని అవనిగడ్డ డిఎస్పి విద్య శ్రీ అన్నారు. వాటితోపాటు రేషన్ బియ్యం, మద్యం అక్రమ రవాణా, జూదం, గ్రామాలలో బెల్ట్ షాపులు లాంటివి నిర్వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కొంతమంది వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు అండగా ఉంటూ పోలీసువారి విధులకు ఆటంకం కలిగిస్తున్నారని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న 9440796406 ఈ నెంబర్కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయవచ్చని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

## ఘనంగా వినాయక సాగర్ వాకర్స్ వార్షికోత్సవం

**- సభ్యులకు డిస్కౌంట్ వైద్య సేవలు**

**- నూతన సభ్యులు క్లబ్బుల ఏర్పాటుకు కృషి**

**- ఎలెక్ట్ ప్రెసిడెంట్ రవిరాజు వెల్లడి**



తిరుపతి జూలై 7/ఎల్లో సింగం

ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా సభ్యులను క్లబ్బులను ఏర్పాటు చేయడానికి కృషి చేయనున్నట్లు ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు పేర్కొన్నారు ఆదివారం రాత్రి తిరుపతిలో శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి ప్రసంగించారు డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో లక్షలాది మంది సభ్యులతో వాకర్స్ అసోసియేషన్ లు నిత్యం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి అన్నారు వాకర్ సభ్యులకు వివిధ ఆసుపత్రులలో డిస్కౌంట్ వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు సెప్టెంబర్ నెలలో పార్వతీపురంలో జరిగే ఇంటర్నేషనల్ వాకర్స్ సమావేశానికి అన్ని వాకర్స్ అసోసియేషన్ లోని ముఖ్య నేతలను ఆహ్వానించనున్నట్లు తెలిపారు ఐఎంఏ అధ్యక్షులు ఆర్ఆర్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఆరోగ్యానికి దేహదారుధ్యానికి నడక ముఖ్యమన్నారు నగర పరిధిలోని వివిధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులను ఇతర ప్రముఖులను ఘనంగా సన్మానించారు ఈ వార్షికోత్సవ వేడుకల్లో డాక్టర్ రవి రాజు ఆర్ఆర్ రెడ్డి మాధవ నాయుడు కోనేటి రవి రాజు కృష్ణ ప్రసాద్ సాంబశివారెడ్డి బాలాజీ కృష్ణమూర్తి సాయి కృష్ణమరాజు సుకుమార్ రాజు వెంకట్ రాయల్ శాంబోల హరినాథ్ అధిక సంఖ్యలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## నందిగామ ఏరియా హాస్పిటల్ లో ఆర్ టీ సెంటర్ నందు పేషెంట్లకు పౌష్టికాహారం పంపిణీ




నందిగామ ఎల్లో సింగం

ఏరియా హాస్పిటల్ ఎ ఆర్ టీ సెంటర్ నందు పేషెంట్లకు తెనాలి డబల్ హార్స్ వారి సహకారంతో ప్రతినెల పౌష్టికాహార ప్రోటీన్ పిండి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హాస్పిటల్ సూపర్నెంట్ హాస్పటల్ ఛైర్మన్ ప్రతినెలా నందిగామ ఏరియా హాస్పిటల్ ఎ ఆర్ టీ సెంటర్ నందు మందులు తీసుకుంటారు వారు పౌష్టికాహార లోపంతో ఉన్నారని గమనించి వారికి చిల్లకళ్ళు శ్రేయాస్ వారి సహకారంతో పేషెంట్స్ కు ప్రతినెల పెషంట్స్ కు పౌష్టికాహారాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు శ్రేయాస్ ప్రతినిధులు హాస్పిటల్ సూపర్నెంట్ సత్యనారాయణ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు డాక్టర్ మోనిష్ హెడ్ సిస్టర్ సూర్యావతి ఐ సీ టీసీ రాష్ట్ర అధ్యక్షులు సుమన్ ఎ ఆర్ టీ స్టాఫ్ నర్స్ అచ్మాబంబ హాస్పిటల్ సిబ్బంది పాల్గొని 60 మంది పేషంట్స్ కు పౌష్టికాహార ప్యాకెట్స్ ను అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది

## నందిగామలోపబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ కార్యక్రమం



నందిగామ ఎల్లో సింగం

రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్ డి ఓ) శ్రీ కె. బాలకృష్ణ ఆధ్వర్యంలో పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పీ జీ ఆర్ ఎస్) కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో మొత్తం 16 అర్జీలు నమోదు అయ్యాయి. విభాగాల వారీగా అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి:

రెవెన్యూ విభాగం %– 5
%సర్వే విభాగం %– 4
%పోలీసు విభాగం %– 3
%ఎలక్ట్రికల్ విభాగం %– 1
%సివిల్ సప్లయ్ విభాగం %– 1
%పంచాయతీ రాజ్ విభాగం %– 1
%ఎడ్యుకేషన్ విభాగం %– 1

%అర్జీలు సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.

## అక్కాయ పాలెం అంగన్వాడీ కేంద్రం పునర్ నిర్మాణ బిల్డింగ్ ప్రారంభోత్సవం



అక్కాయ పాలెం

అక్కాయ పాలెం గ్రామ పంచాయతీ జె.వి.కె. కాలని నందు అంగన్వాడీ కేంద్రం పునర్ నిర్మాణ బిల్డింగ్ ప్రారంభోత్సవం చేసి గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార పంపిణీ చేశారు, పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు అనంతరం జెవికె కాలనీలో ఎస్.టీ. లకు ఇండ్ల స్థలం పట్టాల పంపిణీ చేసిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు మరియు ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత గారు ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు అక్కయ్యపాలెం గ్రామ నాయకులు జంగిలి రాముడు గొర్ల రాముడు వేటపాలెం ఎమ్మార్వో గారు అధికారులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూటమి నాయకులు చీరాల మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ రంగం అభివృద్ధికి సహకరించండి

# కేంద్రానికి అచ్చన్న విజ్ఞప్తి

- పులివెందుల ఎమ్మెల్యే అవినీతి సొమ్ముతో జనాన్ని సమీకరించి.. బలప్రదర్శన చేయాలని చూస్తున్నారు
- బంగారు పాళ్యం మార్కెట్ కి జగన్ రెడ్డి వెళ్ళడానికి అనుమతి ఇస్తాం.. శాంతి భద్రతలకు విఘాతం కలిగితే ఊరుకునేది లేదు
- గంజాయి, డ్రగ్స్ బ్యాచ్, రౌడీ షీటర్స్ జగన్ యాత్రలో పాల్గొంటున్నారని ధ్వజం
- రాష్ట్రంలో 3.5 లక్షల మెట్రిక్ టన్నులు మామిడి పంట రైతుల నుంచి కొనుగోలు చేశాం
- మంత్రి అచ్చెన్న చొరవతో గరివిడి వెటర్నరీ కాలేజీలో 3, 4వ సంవత్సరాల బీవీఎస్సీ, ఏహెచ్‌ల కోర్సుల పునరుద్ధరణకు కేంద్రం






పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి బంగారు పాళ్యం మార్కెట్ కి వెళ్ళడానికి అనుమతి ఇస్తామని శాంతి భద్రతలకు విఘాతం కలిగితే మాత్రం ఊరుకునే ప్రసక్తిలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రెండు రోజుల పాటు ఢీల్లీ పృటనకు వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు.. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ప్రత్యేక భేటీ అయ్యారు. వ్యసాయ రంగానికి తోడ్పాటు నివ్వాలని, గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు కారణంగా రాష్ట్రంలో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని కేంద్ర మంత్రికి వివరించారు. పెద్ద మనసుతో రాష్ట్రాన్నిఆదుకోవాలని, సహాయ, సహకారాలు అందించాలని విన్న వించారు. మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏపీలో దాదాపుగా 64 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయం అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అందుకు ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. కానీ గత వైకాపా ప్రభుత్వం మాత్రం ఈ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. రాష్ట్రాన్ని ఐదేళ్ల పాటు జగన్ రెడ్డి చిన్నా భిన్నం చేశారని మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలను కూడా వినియోగించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైందని ధ్వజమెత్తారు.

## వెటర్నరీ విద్యార్థులకు శుభవార్త

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలోని గరివిడిలో ఉన్న 'కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్'లో 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు గానూ మూడవ, నాల్గవ సంవత్సరాల బీవీఎస్సీ, ఏహెచ్ (%దీ.ఎ.నాషె, ఘా.ఎ%) కోర్సులు పునరుద్ధరణ గురించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చూపిన చొరవ వలన కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 2022 సంవత్సరం నుండి ఈ కోర్సులకు అనుమతి లేదు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి సంబంధిత కోర్సులకు అనుమతులను పునరుద్ధరిస్తూ లేఖను విడుదల చేశారు. మంగళవారం కేంద్ర పశుసంవర్ధక %డ% పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ మంత్రి లాలన్ సింగ్ ను కలసి మరిన్ని విషయాలు చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర విమర్శలు

చిత్తూరు మామిడి రైతుల దగ్గర 3.5 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాం, మామిడి ధరపై జగన్ నీచమైన రాజకీయం చేస్తున్నారు. తోతాపురి మామిడి సేకరణను కిలోకు రూ. 12/- ధరను ప్రభుత్వం నిర్ణియించిందని, అందులో రూ. 8/- ప్రాసెసర్లు/వ్యాపారులు భరించాలని, అదనపు మద్దతు ధరగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 4/- చెల్లిస్తుందని, దీనికి సంబంధించి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (%వీ×ూ%) కింద రూ. 130 కోట్ల కేంద్ర వాటాను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్లు జగన్ చిన్నాభిన్నం చేశాడు. ఓదార్పు అని మళ్లీ బల ప్రదర్శనకు దిగుతున్నారు. చంద్రబాబు ఏడాదిలో 9 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతుంటే మళ్లీ దండయాత్ర మొదలెట్టాడు. శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నాడు. రాష్ట్రం మీద దండయాత్ర చేస్తానంటే ఊరుకోమంటూ హెచ్చరించారు. అధికారం ఉందని వీర్రవీగితే ప్రజలే సమాధానం చెప్తారు. ప్రజలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలి. ధర్నాల పేరుతో వైసీపీ నేతలు దోపిడీకి తెగబడుతున్నారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి బైక్ లు,



కార్లు, బస్సుల్లో తరలించాలని ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రైతులపై ప్రేమ ఉంటే నిజంగా రైతుల దగ్గరికి వెళ్ళాలి .. ఇంత చేయడం అవసరమా! అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వమే రైతులను ఆదుకునేందుకు తగు చర్యలు తీసుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని , కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు కూడా వినియోగించలేక పోయిన అసమర్ధ ముఖ్య మంత్రి గత ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించి విచ్చిన్నం చేశారని తీవ్రస్థాయిలో ఆరోపించారు.

## మామిడి రైతులకు అండగా...

2019-2024 మధ్యకాంలో తోతాపురి మామిడి ధర కిలో రూ. 6 రూపాయిలు నుంచి రూ. 4 రూపాయిలకు పడిపోయిందని, వైకాపా ప్రభుత్వం రైతులకు ఒక్కరూపాయి కూడా సబ్సిడీ ఇవ్వలేదని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు అదనంగా కేజీకి రూ. 4 సబ్సిడి మద్ధతు ధరను ఇచ్చి రైతులను ఆదుకుంటుందని తెలిపారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లా రైతుల నుంచి 3.5 మెట్రిక్ టన్నుల మామిడి సేకరించామని, మామిడి ధరపై జగన్ రెడ్డి నీచమైన రాజకీయం చేస్తున్నారని, మూడు వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి అని చెప్పి ఐదేళ్లలో రైతులకు ఒక్కరూపాయి కూడా చెల్లించలేని అసమర్ధ నాయకుడు జగన్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. మామిడి రైతులకు ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసేందుకే జగన్ రెడ్డి మామిడి రైతులపై దండయాత్రలు చేసేందుకు వెళుతున్నారని ఆరోపించారు. గంజాయి, డ్రగ్స్, రౌడీ షీట్స్ లో ఉన్న వారు జగన్ యాత్రల్లో పాల్గొంటున్నారని విమర్శించారు. చిత్తూరు జిల్లా రైతులు జగన్ ను ప్రశ్నించాలి.. లేదంటే ప్రజాస్వామ్యానికి తీవ్ర నష్టం జరుగుతుంది అని అన్నారు. విచ్చిన్న మైన రాష్ట్రం వికాసం వైపు పయనిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఏపీలో ఎరువుల కొరత లేదు

ఏపీలో కొద్దిరోజులుగా ఎరువుల కొరత ఉందంటూ తప్పుడు కథనాలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఎరువులు అదనంగా నిల్వ ఉన్నాయి, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులందరికి సరిపడా ఎరువులను అందచేస్తాం. ఖరీఫ్ పంటలకు అవసరమైన ఎరువులు దొరకవనే అపోహలు వద్దని, కొరత ఉందనే దుష్ప్రచారాన్ని రైతులు నమ్మొద్దని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ఎప్పటికప్పుడు సమీక్ష చేసి, అవసరం మేరకు ప్రైవేట్ డీలర్లు, సొసైటీలు, రైతుసేవా కేంద్రాల్లో ఎరువులను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. రాష్ట్రంలో మార్క్‌ఫెడ్, సొసైటీలు, రైతుసేవా కేంద్రాలు, డీలర్ల వద్ద 8.73లక్షల టన్నుల ఎరువుల లభ్యత ఉండగా, యూరియా 3.12లక్షల టన్నులు ఉన్నాయని తెలిపారు. వచ్చే 3 నెలల్లో మరో 4.50లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉందన్నారు. డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కన్నా అధికంగా అమ్మినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఎరువుల కొరత అంటూ వైసీపీ నేతలుఎరువుల కొరత అంటూ వైసీపీ నేతలు చెప్పే అబద్ధపు మాటలను ఎవరు నమ్మకండి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో కవచ ప్రతిష్ట





**తిరుపతి జూలై 07:ఎల్లో సింగం**

తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో జరుగుతున్న జ్యేష్ఠాభిషేకంలో రెండో రోజు సోమవారం కవచప్రతిష్ట వైభవంగా జరిగింది. జూలై 07వ తేదీ ఆలయంలో ఉదయం 08.00 %-% 10.00 గం.ల వరకు శతకలశస్నపనం మహాశాంతి హెూమం చేపట్టారు. అనంతరం ఉదయం 10.00 గం.ల నుండి 11.30 గం.ల వరకు ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీగోవిందరాజ స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం సమర్పణ ఆరగింపు అనుగ్రహం బ్రహ్మోఘోషలను వేడుకగా నిర్వహించారు ఇందులో పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిఅనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి కవచప్రతిష్ట చేశారు. సాయంత్రం 5.30 గం.ల నుండి 6.30 గం.ల వరకు ఉభయ నాంచారులతో శ్రీవారు శ్రీవారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాఢ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్ శాంతి ఏఈవో శ్రీ కె ముని కృష్ణారెడ్డి ఇతర అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

**- అందుకనుగుణంగానే జేఎన్టీయూలో రతన్ టాటా ఇన్నోవేషన్ స్పోక్**

**- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన**

**- జేఎన్టీయూ వీసీ సుదర్శన్ రావుతో సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-జేఎన్టీయూలో ఏర్పాటవుతున్న స్పోక్ పై చర్చలు**





**అనంతపురంఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జేఎన్టీయూలో ఏర్పాటు కాబోతున్న స్పోక్ సెంటర్ పై ఆయన వీసీ సుదర్శన్ రావ్ తో సమావేశమయ్యారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో వీసీతో స్పోక్ కు సంబంధించిన అంశాల గురించి చర్చించారు. ఇప్పటికే స్పోక్ కు ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసింది. సెంటర్ ఏర్పాటుపై ఎమ్మెల్యే దగ్గుపాటి చర్చించారు. ప్రధానంగా ఎక్కువ మంది యువతకు అవకాశం కల్పించే విధంగా ఈ సెంటర్ ఉండాలని ఆయన జేఎన్టీయూ వీసీని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2047లో భాగంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతపురం జేఎన్టీయూలో ఒక స్పోక్ ను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. స్కిల్ డెవలప్మెంట్, స్టార్టప్‌ల ప్రోత్సాహం కోసం ఈ స్పోక్ ఒక కేంద్రంగా పనిచేయనుందన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం , ఉపాధి అవకాశాలను సృష్టించడం వంటివి జరుగుతాయన్నారు. ఈ ప్రాజెక్టులో గ్రీన్‌కో ఎనర్జీ , ఓ ఎన్ జి సీ, జి ఏ ఐ ఎల్ అవంతి గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు గవర్నింగ్ కమిటీలో భాగస్వాములుగా ఉన్నాయన్నారు. స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అత్యంత కరువు జిల్లాగా ఉన్న అనంతపురంలో ఈ కేంద్రం ఏర్పాటు కావడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే దీని కార్యకలాపాలు కూడా ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# సుపరిపాలనలో మా తొలి అడుగు అంటూ ఇంటింటి ప్రచారం





**ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

సుపరి పాలనలో మా తొలి అడుగు అంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించిన చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరితొ కలసి మండలంలో ఘనంగా ప్రచార కరపత్రాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ఈరోజు పొద్దువాక, దేవపూడి, వనుదూరు, వాడవల్లి, చెవురు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ముదినేపల్లి మండల అధ్యక్షులు చల్లగుల్ల సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ఈరోజు పొద్దువాక, దేవపూడి, వనుదూరు, వాడవల్లి, చెవురు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ముదినేపల్లి మండల అధ్యక్షులు చల్లగుల్ల శోభనాద్రి చౌదరి, బొర్రా చలమయ్య , ఈడుపుగంటి శ్రీనివాస్, దావు నాగరాజు, బొంగు రవికుమార్ , ఎర్ర రాంబాబు , బత్తుల రవి , నాయుడు నాగరాజు , జోగి రామకృష్ణ , చంటి , పాతూరి నాని , సుధాబతుల సుధ , వీరమల్ల రాము , చంటి , శివ , మహేంద్ర మరియు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొని ఇంటింటి ప్రచారం చేస్తూ కరపత్రాలని పంచారు

# కారుణ్య నియామకం కార్యక్రమం

**గుంటూరు, ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో కారుణ్య నియామకంలో భాగంగా దగ్గుమల్లి ఝాన్సీ రాణీని కార్మిక శాఖలో ఆఫీసు సబార్డినేట్ గా నియమిస్తూ జారీ చేసిన కారుణ్య నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తో కలసి అందించారు. నిబంధనల మేరకు వారికి కేటాయించిన శాఖలలో డ్యూటీకి రిపోర్ట్ చేయాలని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు , లక్ష్మీ కుమారి, డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి ,ఆర్డిఓ శ్రీనివాస రావు,నిబంధనల మేరకు వారికి కేటాయించిన శాఖలలో డ్యూటీకి రిపోర్ట్ చేయాలని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు , లక్ష్మీ కుమారి, డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి ,ఆర్డిఓ శ్రీనివాస రావు, జెడ్పీ సిఇఓ జ్యోతిబాసు, పిడి హౌసింగ్ , డిఆర్డిఏ ప్రసాద్, విజయలక్ష్మి, సిపిఓ శేషశ్రీ, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, ఉద్యానవన శాఖ అధికారి రవీంద్ర బాబు, డిఎఫ్ఓ హిమ శైలజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర రావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ, డిఏంఅండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మి, ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏడి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ, డిఏంఅండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మి, ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏడపవన్ కుమార్, డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ ఆంజనేయులు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్స్ స్కూల్స్ ప్రిన్సిపాల్ ఆనందబాబు పాల్గొన్నారు.

# ఆమ్మో! "లో" వోల్టేజ్"

## "లో" "వోల్టేజ్" తో ఏసీ లు ఫ్రిడ్జ్ లు ఢమాల్

### "లో" "వోల్టేజ్" సమస్య పరిష్కరించాలి అంటూ విధ్యుత్ అధికారులకు హయ్యర్ పేట వాసుల విన్నపం




(చీరాల, ఎల్లో సింగం ప్రతినిధి, 07 జులై )

చీరాల పట్టణంలోని స్థానిక హయ్యర్ పేట 13వ వార్డు నందు విద్యుత్తు "లో" వోల్టేజ్తో ఇబ్బంది పడుతున్నామని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. చీరాల పట్టణం 13 వ వార్డు హయ్యర్ పేట నందు సుమారు 200 కుటుంబాలు నివసిస్తున్నారు. చాలా కాలం నుండి హయ్యిర్ పేట నందు "లో" "వోల్టేజ్" విద్యుత్ సమస్యతో సతమతమవుతున్నారు. విద్యుత్ "లో" "వోల్టేజ్" సమస్య వల్ల గృహాల్లోని ఫ్రిజ్లు, కూలర్స్, ఏసీలు మొదలగు విద్యుత్ పరికరాలు మరమ్మత్తులకు గురువుతున్నాయని హయ్యర్ పేట వాసులు చెబుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి ఆ కాలనీలలో "లో" "వోల్టేజి" సమస్య లేకుండా చేయాలని ఆ ప్రాంత వాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శాకాంబరీ దేవి అలంకారంతో వెలుగొందిన కొండాలమ్మాతల్లి





గుడ్లవల్లేరు ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది:06.07.2025 ఆషాడమాసం సందర్భముగా అమ్మవార్లకు శాకాంబరి అలంకారంలో ఆదివారం సెలవు అగుట వలన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తరించినారు. శ్రీ అమ్మవారికి మొత్తము షుమారు 12 టన్నుల వివిధ రకములైన కూరగాయలు, ఆకుకూరలు మరియు పండ్లతో 2 దేవాలయములు మరియు ఆవరణ అంతయూ కూరగాయలు మరియు పండ్లతో విశేషముగా శాకాంబరి అలంకారణ చేయుట జరిగినది. శ్రీ అమ్మవారిని సుమారు 30,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళు ్ళ సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు మరియు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. ఉచితంగా ఇచ్చిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. శ్రీ అమ్మవారిని ధర్శించుకోనుటకు విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేయటమైనది. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్.ఐ. వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు తెలియచేసారని, వార్తగా ప్రచురించవలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియజేసారు

# అవుట్ ఫాల్ డ్రైన్ పూడికతీత పనులు



గుంటూరు, నేటి పత్రిక ప్రజావార్త

గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని నల్ల చెరువు రోడ్ లోని అవుట్ ఫాల్ డ్రైన్ పూడికతీత పనులు చేపట ్టనున్నా మని, డ్రైన్ పై ఆక్రమణలను మంగళవారానికి స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, ఇప్పటికే సచివాలయ కార్యదర్శుల ద్వారా సమాచారం ఇచ్చామని, తొలగించుకోకుంటే జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది తొలగిస్తారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల వలన డ్రైన్లు పొంగి మురుగు రోడ్ల మీదకు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజల నివసాల్లోకి వెళ్లడం వలన పలు సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. నగరంలో ఇప్పటికే వార్డ్ ల వారీగా మేజర్, మైనర్ డ్రైన్లలో పూడికతీత పనులు చేపట్టామన్నారు. నల్లచెరువు రోడ్ లో ఎత్తు రోడ్ నుండి జాతీయ రహదారి వరకు చేపట్టనున్న పూడికతీత పనుల్లో భాగంగా డ్రైన్ల మీద ఇరువైపులా ఉన్న ఆక్రమణదారులు స్వచ్ఛందంగా మంగళవారం నాటికి తొలగించుకోవాలన్నారు. తొలగించుకోని ఆక్రమణలను జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది తొలగిస్తారని, అందులో జరిగే నష్టానికి ఆక్రమణదారులే భాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణి

## - మానవత సంస్థ సహకారంతో కార్యక్రమం నిర్వహణ



(వేమూరు,07 జులై, ఎల్లో సింగం ప్రతినిధి)

గుంటూరు జిల్లా తెనాలి కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెనాలికి చెందిన మానవత సేవా సంస్థ గ్రూప్ వారి సహకారంతో అంగవైకల్యంతో ఇబ్బందులు పడుతున్న వేమూరు గ్రామనికి చెందిన పిల్లి శరత్, మరియు పెరవలిపాలెం గ్రామానికి చెందిన పెరవలి వినయ్ అనే ఇద్దరు దివ్యాంగులకు మానవత సంస్థ తెనాలి చైర్మన్ కొలసాని రామచంద్ కార్తీక్ ఫౌండేషన్ చైర్మన్ నండూరి కార్తీక్ తదితరులు ట్రై సైకిల్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మానవత సంస్థ చైర్మన్ కొలసాని రామచంద్ మాట్లాడుతూ అర్హత ఉన్నవారికి సహాయం చేయటానికి మానవత సంస్థ ముందు ఉంటుందని తమ సంస్థ రిజనల్ చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం గారి చూచనలు మేరకు పారదర్శకంగా సహాయం కోసం ఎదురు చూస్తున్న వీరిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మానవత సంస్థ గౌరవ అధ్యక్షులు ఓంకార్ ప్రసాద్ మాట్లాడుతూ అర్హులు అయినవారికి సహాయం చేయడంలో ముందుంటుందని తెలిపారు. మహిళా అధ్యక్షురాలు కె. కళ్యాణి మాట్లాడుతూ మానవత్వనికి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు మానవత సంస్థలో సభ్యులుగా ఉండటం అనందించదగ్గ విషయంగా తెలియజేసారు. కార్తీక్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నండూరి కార్తీక్ మాట్లాడుతూ వేమూరు గ్రామానికి చెందిన పిల్లి శరత్, అలాగే పెరవలి పాలెం గ్రామానికి చెందిన పెరవలి వినయ్ అంగవైకల్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని మానవత సంస్థను సహాయం కొరము అని మానవత సంస్థ సభ్యులు పి. వెంకట్ వెంటనే స్పందించి మానవత సంస్థలోని వారి చేతులమీదగా ట్రై సైకిల్స్ అందించడం జరిగిందని, ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ కు సహాయం చేసిన మానవత సంస్థ గ్రూప్ సభ్యులందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ ఫౌండేషన్ చైర్మన్ డా. నండూరి కార్తీక్, మానవత సంస్థ సెక్రటరీ పి. వెంకట్, వైస్ ప్రసిడెంట్ పి. వాసు, ట్రెజరర్ ఎస్. వి శర్మ, సి.హెచ్ సాంబశివరావు, పి.మల్లికార్జునరావు, ఎం. అర్జున్, కె. నాగేశ్వరావు, పి. శ్రీనివాస్, శివరాజకుమారి, కె. రవీంద్రనాద్, కె. మదన్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలి



గుంటూరు, ఎల్లో సింగం ప్రతినిది

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని, ఎలాంటి సందర్భంలో కూడా బియండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్లకుండ చూడాలని విధులలో నిర్లక్ష్యంగా ఉండేవారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.బార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డి.ఆర్.ఓ ఖాజావలి, ఆర్డీవో శ్రీనివాసరావు ప్రజల నుండి 259 పిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టరు ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటిషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. మరో 24 గంటల్లో గడువు ముగిసే పిటిషన్లు బియండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్ళకుండా ముందుగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో వింజనంపాడు, లాల్ పురం, కంతేరులోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లకు వచ్చిన అర్జీలు బియండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్ళాయని వాటిపై వివరణ కోరుతూ సంబంధిత మండల అధికారులకు షోకాజ్ నోటీస్ లు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పి.జి.ఆర్.ఎస్. నిర్వహణకు సంబంధించి అర్జీదారుని పిర్యాదును సరిగా ఎండార్స్ చేయడం లేదని, సంబంధిత శాఖలో సరైన అధికారికి పంపడం లేదని పై అధికారులు తనిఖీలు నిర్వహించకుండా క్రింది స్థాయి అధికారుల స్థాయిలోనే పరిష్కరించడం జరుగుతుందని, గ్రీవెన్స్ రెడ్రసల్ అధికారులే సమస్యను పరిష్కరించాలన్నారు. జిల్లాలో వచ్చిన దరఖాస్తులే మళ్ళీ మళ్ళీ వస్తున్నాయని అలా రాకుండా అర్జీదారుని సమస్యను పూర్తిగా పరిష్కరించి తిరిగి అదే సమస్య పై అర్జీ దాఖలు కాకుండా చూడాలన్నారు. ప్రజలలో సంతృప్తి స్థాయి శాతం తగ్గుతుందని, ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా అధికారులు కృషి చేయాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి నిర్ణీత సమయంలో కౌంటర్ దాఖలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓజ్యోతిబాసు, పిడి హౌసింగ్ , డి.ఆర్.డి.ఏ. ప్రసాద్, విజయలక్ష్మి, సి.పి.ఓ. శేషశ్రీ, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, ఉద్యానవన శాఖ అధికారి రవీంద్ర బాబు, డి.ఎఫ్.ఓ హిమ శైలజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర రావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ, డి.ఏం.అండ్. హెచ్.ఓ., డా. విజయలక్ష్మి, ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏ.డి.పవన్ కుమార్, డి.డి అడల్ట్ ఎడ్యుకేషన్ ఆంజనేయులు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్స్ స్కూల్స్ ప్రిన్సిపాల్ ఆనందబాబు పాల్గొన్నారు.

# అభివృద్ధి... సంక్షేమంతో కూటమి ప్రభుత్వ పాలన

- 11 సీట్లకు పరిమితమైనా జగన్ కు ఇంకా బుద్ధి రాలేదు
- ఇంకా సీఎం అనే భ్రమలో జగన్ ఉన్నాడు
- వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఆ సీట్లు కూడా రావు
- రాజమండ్రిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్



రాజమహేంద్రవరం, ఎల్లో సింగం న్యూస్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమానం ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సోమవారం స్థానిక 3, 4వ డివిజన్లలో జరిగింది. 3వ డివిజన్లో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, 4వ డివిజన్లో తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవివరప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమం మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యార్రా వేణుగోపాల రాయుడు, కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నాయకులు దొండపాటి సత్యంబాబు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, రెడ్డి మణేశ్వరరావు తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్ లో ఫోటో అప్ లోడ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో పులివెందుల పులిగా పిలిపించుకున్న జగన్ కృరమైన పరిపాలనకు ప్రజలు భీతి చెందారని ఆయన అన్నారు. తన పాలన నచ్చితేనే ఓట్లు వేయాలని ఎన్నికల్లో ప్రజలతో జగన్ అన్నారని, పాలన నచ్చలేదని ప్రజలు వైసీపీని 11 సీట్లే కే పరిమితం చేశారని అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలు చేసేవారని, జైలులో ఉన్న వారిని పరామర్శించడానికి జగన్ వెళుతూ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. సింగయ్య అనే వైసీపీ కార్యకర్త జగన్ కారుకిందపడి మరణిస్తే అతడిని పక్కకు తీసి మానవత్వం లేకుండా జగన్ వెళ్ళి పోయాడని మంత్రి సుభాష్ గుర్తు చేశారు. కార్యకర్తలతో ఇప్పటికీ సీఎం అనిపించుకుంటూ అదే భ్రమలో జగన్ ఉన్నాడని, అతని మానసిక పరిస్థితి సరిగా లేదని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ ఏదో చేద్దామను కుంటాడు. కాని ఆచరణలో అది చేయలేదని ఆయన విమర్శించారు. వైసీపీ పాలనలో అమర్ రాజా సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశాడని, కియా కార్ల పరిశ్రమకు ఆటంకాలు కలిగించాడని, కమీషన్ల కోసం కక్కుర్తి పడి పరిశ్రమలు రాకుండా చేశాడని మంత్రి సుభాష్ ధ్వజమెత్తారు. కూటమి పాలనలో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, రానున్న మూడేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన చెప్పారు. ఏపీని సువర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. జగన్ ఇప్పటికీ మారలేదని రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అరాచకం సృష్టించాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని, పెద్ద సైకోతో పాటు ఎక్కడికక్కడ పిల్ల సైకోలు తయారయ్యారని ఆయన మండిపడ్డారు. జగన్ ఇలాగే ఉంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఒకటి రెండు సీట్లు మాత్రమే వస్తాయని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని అన్నారు. కూటమి పాలనలో పెన్షన్ రూ.4 వేలు ఇవ్వడం, తల్లికి వందనం, దీపం పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వడం ఇచ్చినట్లు వారే చెబుతున్నారని ఆయన చెప్పారు. వైసీపీ పాలనలో రూ.వెయ్యి పెన్షన్ పెంచి ఏడాదికి రూ. 250 చొప్పున పెంచుకు వెళ్ళారని కూడా ప్రజలు గుర్తు చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు గుర్తు చేస్తున్నారని ఆయన తెలిపారు.కూటమి పాలనలో రాజమండ్రి సిటీలో 5,100 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే భర్త చనిపోతే భార్యకు వెంటనే పెన్షన్ మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైనా వారు ఇప్పటికీ ఆత్మ పరిశీలన చేసుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. జగన్ పర్యటనకు ఎక్కడికి వెళ్ళినా ఒకరిద్దరిని బలి తీసుకుంటున్నాడని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆరోపించారు. మతి స్థిమితం లేనట్లు మాట్లాడుతున్నారని, ఆయన విమర్శించారు. పెద్ద సైకోతో పాటు ఎక్కడికక్కడ పిల్ల సైకోలు తయారయ్యారని ఆయన విమర్శించారు. ఇలాంటి వైసీపీ మళ్ళీ వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదని ప్రజలే చెబుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో 3, 4 డివిజన్ కమిటీ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# వంగవీటి రంగా కులాలకు అతీతమైన పేదల మనిషి : ప్రత్తిపాటి

- వంగవీటి రాధా నాకు మంచి మిత్రులు... గతంలో ఎన్నికల ప్రచారం కూడా చేశారు : ప్రత్తిపాటి
- పవన్ కల్యాణ్ మద్ధతు.. బీజేపీ సహకారంతోనే చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు : ప్రత్తిపాటి.
- రాష్ట్ర ఆర్థికవ్యవస్థను బాగుచేయాలంటే చంద్రబాబుకే సాధ్యమన్న పవన్ వ్యాఖ్యలు.. ఆయన రాజకీయ పరిణితికి నిదర్శనం : ప్రత్తిపాటి.
- ఇర్లపాడు..అమీన్ సాహెబ్ పాలెం అభివృద్ధిని కోరుకునేవారు ప్రజల ప్రభుత్వానికి మద్ధతు తెలపాలి : ప్రత్తిపాటి





వంగవీటి రంగా పేదల మనిషని...ఆయన ఏ ఒక్క కులానికో పరిమితం కాదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి ఇర్లపాడు.. అమీన్ సాహెబ్ పాలెంలో పర్యటించారు. ఇర్లపాడులో కృష్ణారావు.. కృష్ణంనాయుడు ఏర్పాటుచేసిన వంగవీటి రంగా విగ్రహాన్ని ప్రత్తిపాటి ఆవిష్కరించిన అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

**రంగా పేదల హృదయాల్లో ఉంటారు..**

వంగవీటి రంగా సమాజం కోసం కష్టపడిన వ్యక్తి అని.. ఆయన ఎప్పుడూ ప్రజల హద్రుదయాల్లో నిలిచి ఉంటారని ప్రత్తిపాటి చెప్పారు. రంగా కుమారుడు రాధా తనకు మంచి మిత్రులని 2019లో ఎన్నికల ప్రచారానికి వచ్చారని.. 24 ఎన్నికల్లో కూడా ప్రచారానికి రమ్మని ఆహ్వానించానన్నారు. నిస్వార్థంగా ఆలోచించే నాయకుడు కాబట్టే రాధా.. ప్రజల కోసం కూటమిప్రభుత్వానికి సంపూర్ణ మద్ధతు ప్రకటించారన్నారు. రంగా విగ్రహా దాతలకు.. కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

**పవన్ వ్యాఖ్యలు ఆయన రాజకీయ పరిణితికి నిదర్శనం..**

మార్కాపురంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజకీయ పరిణితితో మాట్లాడారని.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడాలన్నా... ఏపీ అభివృద్ధి చెందాలన్నా.. చంద్రబాబుకే సాధ్యమన్న ఆయన వ్యాఖ్యల్ని ప్రజలు స్వాగతించాలని ప్రత్తిపాటి సూచించారు. పవన్ కల్యాణ్ మద్ధతు.. బీజేపీ సహకారంతోనే చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు ప్రగతిపథంలో నడుపుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ దెబ్బకు బలైపోయిన రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టే సామర్థ్యం చంద్రబాబుకే ఉన్నాయన్నారు. పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకే జగన్ సహా వైసీపీనేతలు భారీ మూల్యం చెల్లించుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కూటమిప్రభుత్వ ఏర్పాటులో పవన్ కీలక పాత్ర పోషించారన్నారు. చంద్రబాబు.. పవన్ సమిష్టిగా జగన్ దుర్మార్గాలను ఎదిరించి పోరాడబట్టే 164 సీట్లు వచ్చాయన్నారు.

**దేశంలో ఏ రాష్టంలో లేని సంక్షేమం.. చంద్రబాబు అమలు చేస్తున్నారు**

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదల సంతోషంకోసం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, రూ.4వేల పింఛన్ ఇస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.13వేల చొప్పున ప్రభుత్వం అందించిందన్నారు. రూ.2వేలను పాఠశాలల అభివృద్ధికి కేటాయించి, తల్లిదండ్రుల సూచనలప్రకారమే విద్యాసంస్థల్ని అభివృద్ధి చేస్తున్నార న్నారు. అర్హులైన వారికి తల్లికి వందనం...పింఛన్లు అందకుంటే సచివాలయ సిబ్బందే బాధ్యులవు తారు. త్వరలోనే అన్నదాతా సుఖీభవ.. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం.. నిరుద్యోగ భృతి అమలవుతాయన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రతిగ్రామానికి తాగునీరు అందుతోందన్నారు. బనకకచర్ల ప్రాజెక్ట్ పూర్తయితే నియోజకవర్గానికి తాగు..సాగునీటి సమస్య ఉండదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఇప్పటికే ప్రభుత్వం రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేసిందన్నారు. కూటమినాయకులు ప్రజల్లో ఉంటూ..వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని. ఏడాదిలో కూటమిప్రభుత్వం చేసిన మంచిని ప్రజలు గర్థించాలని ప్రత్తిపాటి కోరారు. ఇర్లపాడు..అమీన్ సాహెబ్ పాలెం గ్రామాల్లోని తాగునీటి సమస్య త్వరలో పరిష్కారమవుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టిడిపి నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, పునాటి కోటేశ్వరరావు (పేద కాపు), కామినేని నాగేశ్వరరావు, కామినేని లలిత రాంజనేయులు, కృష్ణమనాయుడు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాకాల శ్రీవల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి బ్రహ్మోత్సవాలు అందరూ కలిసి ఘనంగా నిర్వహించాలి



**పాకాల జూలై 7/ఎల్లో సింగం**

పాకాల మండలం ఊట్లవారి పల్లిలో గల శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి బ్రహ్మోత్సవాలు అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించాలని కోరిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రేపు నెలలో జరిగే ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల లోపు ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే ఆలయ అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే దేవాలయానికి నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించి కాంట్రాక్టర్ కి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా నాణ్యతతో కూడినదిగా చేయాలని కాంట్రాక్టర్ కు తెలిపిన ఎమ్మెల్యే

ఆలయ ప్రాంగణం వరకు బస్సు సర్వీసులు నడపాలని దానికి సంబంధించిన పనులను కూడా వేగవంతం చేయాలని కోరారువచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా త్వరితగతిన దర్శన ఏర్పాట్లను చేయడంతో పాటుగా అన్ని రకాల వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే .

## స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా డిస్టిక్ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ చర్చలు జరిపారు

## పి4 విధానం పై తిరుపతి కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది



**తిరుపతి జూలై 7/ఎల్లో సింగం**

ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ జిల్లా అధికారులు జిల్లాలోని సహచర ప్రజాప్రతి నిధులతోపాటుగా పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువనేత నారా లోకేష్ తోనే స్వర్ణఆంధ్ర విజన్ 2047 సాధ్యమన్న ఎమ్మెల్యే అత్యాధునిక సాంకేతికత పి4 తో స్వర్ణ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడంలో ప్రతి అధికారి సహకరించాలని కోరిన ఎమ్మెల్యే చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన జరగబోయో అభివృద్ధినీ సమావేశంలో వివరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.

## రేషన్ బియ్యం తనిఖీల్లో పట్టివేత



**చల్లపల్లి జులై 7ఎల్లో సింగం న్యూస్**

చల్లపల్లిలో పోలీసులు అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. అవనిగడ్డ డీ.ఎస్.పీ. తాళ్లూరి విద్యశ్రీకి అందిన సమాచారం మేరకు చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీలో లుక్కా రాఘవులు అనే వ్యక్తి ఇంట్లో పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. డీఎస్పీ కార్యాలయ సిబ్బంది, ఎస్ఐ పీ.ఎస్.వీ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలోని చల్లపల్లి పోలీస్ సిబ్బంది తనిఖీ చేసి 1,660 కేజీలు బియ్యం కలిగిన 33 మూటలు గుర్తించి సీజ్ చేశారు. అతనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం వివరించి చెప్పే ఉద్దేశ్యమే 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమం : బండే

**కోడూరు. జులై 7::ఎల్లో సింగం న్యూస్**

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి ఇచ్చిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించి ఉన్న సమస్యలను వారి నుండి తెలుసుకొని వాటిని అమలుపరిచేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకునే ఒక సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమమే సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం అని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జడ్పీటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు అన్నారు. 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఈరోజు కోడూరు శివారు దింటిమెరక గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి ఇచ్చిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ గ్రామం నుండి తన దృష్టికి వచ్చిన సమస్యలను రికార్డు చేస్తూ ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలలోని అన్ని పథకాలను అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టరి ఇన్చార్జిలు కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, అప్పికట్ల రవీంద్రబాబు, కోడూరు టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూతబోయిన శ్రీనివాసరావు, వేములపల్లి రాజేష్ ,బొడ్డు వెంకన్న, వెన్న గజేంద్ర ,పొనమాల వెంకటేశ్వరరావు, తాత పోతురాజు,మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.





## విజయవాడ ఆర్టీసీ హౌస్‌లో జోనల్ చైర్మన్లతో సమీక్షా సమావేశం

### నేటి ఏపీఎస్ఆర్టీసీ బోర్డ్ మీటింగ్‌కు ముందస్తు సమీక్ష నిర్వహించిన చైర్మన్ కొనకళ్ల నారాయణరావు గారు మరియు ఏ పి ఎస్ ఆర్ టీ సీ ఉపఅధ్యక్షులు కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ పీ ఎస్ మునిరత్నం





**విజయవాడ, జూలై 7 :**

మంగళవారం జరగనున్న ఏపీఎస్ఆర్టీసీ బోర్డ్ మీటింగ్ సందర్భంగా, ఆర్టీసీ జోనల్ చైర్మన్లతో సమీక్షా సమావేశాన్ని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు గారు మరియు %ూ్రూూ=జ% ఉపఅధ్యక్షులు పి ఎస్ మునిరత్నం గారు సోమవారం విజయవాడ ఆర్టీసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు, జోనల్ చైర్మన్‌లు రెడ్డి అప్పలనాయుడు, సురేష్ రెడ్డి, దొన్ను దొర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ సేవల విస్తరణ, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల అందింపు, ఉద్యోగుల సంక్షేమం, ఆదాయ మార్గాల పెంపు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. రేపటి బోర్డ్ మీటింగ్‌లో ప్రాధాన్యతతో తీసుకోవాల్సిన నిర్ణయాలపై ఈ సమీక్షలో నేతలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఏపీఎస్ఆర్టీసీని ఆర్థికంగా సమర్థవంతంగా మారుస్తూ, సామాన్య ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని %ూ్రూూ=జ% ఉపఅధ్యక్షులు పి ఎస్ మునిరత్నం గారు తెలిపారు.

## త్వరలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం జీవో విడుదల చేసిన అగ్రికల్చరల్ మార్కెటింగ్ శాఖ

**అవనిగడ్డ. జులై 7::ఎల్లో సింగం న్యూస్**

అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం శ్రేణులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న దివి మార్కెట్ కమిటీ పాలకవర్గం త్వరలో కొలువు తీరనుంది.. మార్కెట్ కమిటీ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ నేత కొల్లూరి వెంకటేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వం రెండు నెలల క్రితం ప్రకటన విడుదల చేయగా సోమవారం అగ్రికల్చరల్ మార్కెటింగ్ శాఖ ఇందుకు సంబంధించి జీవో విడుదల చేసింది.. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొల్లూరి వెంకటేశ్వరరస్వును, వైస్ చైర్మన్ గా జనసేన నేత రాజనాల వీరబాబు, సభ్యులుగా విశ్వనాధపల్లి జీవో విడుదల చేసింది.. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొల్లూరి వెంకటేశ్వరరస్వును, వైస్ చైర్మన్ గా జనసేన నేత రాజనాల వీరబాబు,




సభ్యులుగా విశ్వనాధపల్లి సోమేశ్వరరావు, ఉప్పల శివరాఘవ వర ప్రసాద్, తలశిల లలిత, పుప్పాల ఏసు, షేక్ పర్వీనా, మాతంగి వెంకటేశ్వరమ్మ, పిల్లి మల్లేశ్వరి, కొక్కిలిగడ్డ లక్ష్మీ కుమారి, జరుగు ఆది నారాయణ, కారంకి సరస్వతి, మంగళగిరి శ్రీనివాసరావు, పిరాటి శిరీష, మెరకనపల్లి నరేష్ లను సభ్యులుగా నియమిస్తూఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ జీవో విడుదల చేసింది.. జిల్లా ముఖ్య నేతల అందుబాటును బట్టి త్వరలోనే దివి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి పార్టీ శ్రేణులు సన్నాహాలు చేస్తున్నాయి.. జీవో విడుదలైన సందర్భంగా పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, సీనియర్ నేత బొబ్బా గోవర్ధన్ లు కొల్లూరు వెంకటేశ్వరరావుకు, పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు..

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి వినోద్,వీరమల్లు నరసింహారావు

**కైకలూరుఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

. కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం ములకలపల్లి మరియు కోరగంటిపాలెం గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ డైరక్టర్ కొడాలి వినోద్ నియోజకవర్గ కో కన్వీనర్ వీరమల్లు నరసింహారావు తో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ రైతు అధికార ప్రతినిధి బొప్పన్న సుందరరామయ్య ,గ్రామ పార్టీ ప్రెసిడెంట్ సుంకర రామకృష్ణ,ఉపాధ్యక్షులు కొసరాజు నాగేశ్వరరావు,గ్రామ కార్యదర్శి దాసరి



గంగాధర్, యూనిట్ ఇంచార్జ్ తంటేపూడి శ్యామ్,బూత్ కన్వీనర్ జంగం మధుసూదనరావు,మరియు కోరగంటిపాలెం బూత్ కన్వీనర్లు ముచ్చు నాగప్రదీప్,నాయుడు శ్రీరామ్ నివాస్ మరియు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ముందడుగు

**- మడకశిర పట్టణంలో సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎం.ఎస్.రాజు సతీమణి ఉమాదేవి**

**- బ్రహ్మరథం పట్టిన పట్టణ మహిళలు...**




మడకశిర ఎల్లో సింగం న్యూస్

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పిలుపునిచ్చిన సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు వారి సతీమణి కూడా కదం తొక్కారు. తాజాగా ఈ ఘటన మడకశిర నియోజకవర్గంలో చోటు చేసుకుంది. మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు నిర్విరామంగా నియోజకవర్గంలో సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసింది. అయితే కూటమి ప్రభుత్వం చేసిన మంచిని వివరించడంలో ఎం.ఎస్.రాజు గారికి తమ ధర్మపత్ని ఎం.ఎస్.ఉమాదేవి గారు కూడా సహాయసహకారాలు అందిస్తున్నారు. నియోజకవర్గంలో ఓ వైపు ఎం.ఎస్.రాజు గారు పర్యటిస్తుంటే...మరోవైపు వారి సతీమణి ఎం.ఎస్.ఉమాదేవిగారు పర్యటిస్తున్నారు. మడకశిర పట్టణంలోని 13, 14 వార్డుల్లో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ మహిళలను చైతన్యపరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఉమాదేవిగారికి మడకశిర పట్టణ మహిళలు బ్రహ్మరథం పట్టారు. వారితో కలిసి ఇంటింటికీ తిరిగి సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని జయప్రదం చేస్తున్నారు.

## రెండు కుటుంబాలకు రూ. 1.10 లక్షలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్





కె. గంగవరం ఎల్లో సింగం న్యూస్

రామచంద్రపురం నియోజవర్గం కె. గంగవరం మండలం బాలాంత్రం గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మానవత్వంతో రూ.1.10 లక్షలు( లక్షా పదివేల రూపాయలు ) ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు. వివరాల్లోకెళితే గంగవరం మండలం బాలాంత్రం గ్రామానికి చెందిన మాధవరపు లోవరాజు రెండేళ్ల కిందట కాలవలో పడి మృతి చెందారు. దీంతో ఇద్దరు ఆడ పిల్లలతో కుటుంబం ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటుంది. గత వైసిపి ప్రభుత్వంలో అందాల్సిన సహాయం అందలేదు. కాళ్లు అరిగేలా కార్యాలయాలు చుట్టూ తిరిగి అలసి మిన్న కుండిపోయారు. ఆ కుటుంబ దీన పరిస్థితి కూటమి నాయకుల ద్వారా తెలుసుకొని మంత్రి సుభాష్ మృతిచెందిన లోవరాజు ఇద్దరమ్మాయిలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చెక్కు రూపంలో అందించారు. అలాగే అదే గ్రామానికి చెందిన విత్తనాల రమణ వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదం కారణంగా కాళ్లు విరిగి మంచానికి పరిమితం అయ్యారు. ఆ కుటుంబాన్ని కూడా మంత్రి సుభాష్ పరామర్శించి, వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకుని వైద్య ఖర్చులు నిమిత్తం రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ.. మరోపక్క దీన, హీన, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు కొండంత అండగా ఉంటూ ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఉన్నా అంటూ ఆర్థికంగా సహాయం చేస్తున్నారు. మంత్రి సుభాష్ దయాగుణం, మానవత్వం, సేవా తత్వం పట్ల నియోజకవర్గ ప్రజలు, కూటమి పార్టీ నాయకులు మనసున్న మారాజు అంటూ కీర్తిస్తున్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇల్లు, స్థలం ఇవ్వాల్సిందే

**- శ్మశాన వాటిక సమస్యలు సైతం తక్షణమే పరిష్కరించాలి**

**- తహసీల్దార్లు, హౌసింగ్ అధికారులకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆదేశం**



మడకశిర ఎల్లో సింగం న్యూస్

మడకశిర నియోజకవర్గంలో ఇల్లులేని ప్రతి పేదవారిని గుర్తించాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ స్థలం లేకుంటే పట్టా స్థలం ఇచ్చి, ఇల్లు కట్టించేందుకు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గంలోని తహసీల్దార్లు, హౌసింగ్ అధికారులకు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీ ఎం.ఎస్.రాజు గారు ఆదేశించారు. మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తహసీల్దార్లు, హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నియోజకవర్గంలో ఏ ఒక్కరూ సొంత ఇళ్ల స్థలం, సొంత ఇల్లు లేకుండా ఉండకూదన్నారు. సొంత ఇళ్ల స్థలం, సొంత ఇల్లు లేని వారిని అధికారులు గుర్తించాలని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సొంత స్థలం, ఇల్లు ఉండేలా అవసరమైన అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సొంత స్థలం, ఇల్లు ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో కొన్ని వర్గాలకు శ్మశానవాటికలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కొన్ని గ్రామాల్లో కొన్ని వర్గాలకు శ్మశానవాటికలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి సమస్యలను సైతం గుర్తించాలని, శ్మశానవాటిక సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గ్రామస్థాయి, మండలస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పేదవారికి ఉచితంగా నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా, వాటిని సామరస్యంగా పరిష్కరించాలని, అవసరమైన సహాయసహకారాలు అందించాలని సూచించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షల కనుగుణంగా కూటమి ఏడాది పాలన

### ప్రజలకు అండ తెలుగుదేశం జెండా

### – డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సోమవారం మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి పట్టణం లోని కురిచేడు రోడ్డులో గల ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం లో పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకొని 12వ వార్డులో ఇంటింటికి ఏడాది పాలన కార్యక్రమాన్ని చేపట్టారు. డాఎం లక్ష్మీ గారితో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గారు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు గారు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితర నాయకులు ఉన్నారు.

ఈ సందర్భంగా డాఎం లక్ష్మీ గారు మాట్లాడుతూ...

ఏడాది కూటమిపాలనలో మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు, ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ గారి సారధ్యంలో మన గౌరవ ఎంపీ గారు మాగుంట శ్రీనివాసుల రెడ్డి గారు, జిల్లా గౌరవ మంత్రివర్యులు బాల వీరాంజనేయ స్వామి గారు, మంత్రి వర్యులు గొట్టిపాటి రవికుమార్ గారి సారధ్యంలో అభివృద్ధి ప్రభుత్వం పరుగులు తీస్తుంది. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సహకారంతో ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నాయి. ఏడాది పాలనలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ అభివృద్ధి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళుతుంది. అయితే ఈ ఏడాది పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారా లేరా ప్రజలకు పథకాలు అందుతున్నాయా లేదా ఇంటింటికి వెళ్లి మన ప్రియతమ అధినేత చంద్రబాబు గారి ఆదేశానుసారం డోర్ టూ డోర్ తెలుగుదేశం కార్యక్రమాన్ని చేపట్టాం. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వమైన స్పందన కనిపిస్తుంది. ప్రతి ఇంట్లో మన ప్రభుత్వం పెంచిన పెన్షన్ పథకం, తల్లికి వందనం, దీపం పథకం ఇలా ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా వారి ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేస్తూ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు దీవిస్తున్నారు. అంతేకాక మాకు ఏడాది పాలనలో ప్రజలు స్వేచ్ఛగా ఉన్నామని మా ఆస్తులకు రక్షణ ఉందని విధ్వంసాలు, దౌర్జన్యాలకు దూరంగా ప్రశాంతంగా జీవిస్తున్నామని తెలియజేస్తున్నారు. ఈ ఏడాది పాలనలో మన కూటమి ప్రభుత్వం విధ్వంసం నుండి వికాసం వైపు అడుగులు పెడుతూ అభివృద్ధి ఎజెండాగా ముందుకు నడుస్తుంది. మన అధినేతల స్ఫూర్తితో దర్శి ప్రాంతంలో కూడా మనం నగర పంచాయతీగా ఉన్న దర్శిని గ్రేడ్ 2 మున్సిపాలిటీగా సుందరంగా తీర్చిదిద్దుకొని పట్టణంగా రూపకల్పన చేసి దర్శి ని అభివృద్ధి దర్శిగా మారుస్తానని మాట ఇస్తున్నానవివరించారు.ఈ ఈ కార్యక్రమం లో దర్శి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్న, వార్డ్ కౌన్సిలర్ నక్క చంద్ర - రంగా, బూత్ ఇంచార్జిలు వార్డ్ అధ్యక్షులు షేక్ రజాక్ బాషా, షేక్ మీరావలి, క్లస్టర్లు నారపుశెట్టి మధు, అంకయ్య, రామారావు దర్శి పట్టణ టిడిపి నాయకులు మరియు నియోజకవర్గం లోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in